# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 17 జనవరి, 2026 | పేజీలు : 08


## ఎమ్మెల్యే నివాసంలో సంక్రాంతి వేడుకలు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** మకర సంక్రాంతి సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును వారి నివాసంలో కుటుంబ సభ్యులు, వివిధ డివిజన్ల కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులతో కలిసి సంక్రాంతి వేడుకలను సంతోషాల నడుమ జరుపుకున్నారు. ఈ సందర్భంగా 56వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంక హరిబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకుడు, 55వ డివిజన్ నాయకుడు గడ్డం శివరాం ఎమ్మెల్యేకు మిఠాయిలు తినిపించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గాలి పటాలను ఎగురవేశారు. పిండి వంటలను పంచి పెట్టారు. ఇంటి ముందు వేసిన రంగు రంగుల ముగ్గులు ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో 65వ డివిజన్ అధ్యక్షుడు అయ్యాల రాంరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

భద్రకాళి - బాసర వరకు ఆలయాల అభివృద్ధికి చర్యలు

వచ్చే బడ్జెట్లో రూ. 70 కోట్లను కేటాయించి కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయ అభివృద్ధి

రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

వీరభద్ర స్వామివారిని దర్శించుకున్నమంత్రి కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** రాష్ట్రంలో అన్ని ఆలయాలను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ లోని శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వార్లను దర్శించుకున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేశారు. అనంతరం ఆలయంలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని మంత్రులు దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పండితులు ఆశీర్వచనం అందించారు. అంతకుముందు త్రిశూలం కూడలిని మంత్రులు ప్రారంభించారు. ఆలయ ప్రాంగణంలో మీడియాతో రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వార్లను దర్శించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఆలయంలో స్వామివారు భీకర రూపం కాకుండా ముఖంపై కోర మీసాలతో దర్శనమిస్తుంటారు కాబట్టి కోర మీసాల వీరభద్ర స్వామిగా భక్తులు కొలుస్తుంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వార్లను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి దర్శించుకుని ఆశీర్వచనం తీసుకున్నట్లు తెలిపారు. కాకతీయ కాలంనాటి వీరభద్ర స్వామిని దర్శించుకున్నారని పేర్కొన్నారు. ప్రజలందరూ బాగుండాలని కోరుకున్నట్లు తెలిపారు. చారిత్రక దేవాలయ అభివృద్ధికి గతంలోనే దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న కొండా సురేఖను కలిసి వివరించగా సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. దాదాపు 70కోట్ల రూపాయలతో దేవాలయానికి సంబంధించి ప్రాకారాలు, మాఢ వీధులు, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు, అనుమతులు ఇచ్చి భక్తులకు ఉపయోగపడేవిధంగా పూర్తి సహకారాన్ని అందజేస్తున్నందుకు మంత్రి సురేఖకు ధన్యవాదాలు తెలిపారు. ఉత్తర తెలంగాణలోనే కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి కోర మీసాల దేవుడిగా, గుమ్మడికాయల దేవుడిగా, కోరిన కోరికలు తీర్చే దేవుడిగా శ్రీ భద్రకాళి సమేత వీరభద్రుడిగా ఈ ప్రాంత ప్రజల విశ్వాసానికి అనుగుణంగా భవిష్యత్తులోనూ తమ బాధ్యతగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ ప్రాంత ప్రజల విశ్వాసాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామన్నారు. అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు కార్యరూపం దాల్చే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రి కొండా సురేఖను కోరారు. మకర సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామాల సునీత, ఆలయ కార్యనిర్వాహణాధికారి కిషన్ రావు, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్ఐ రాజు, ఇతర అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

### 18న ఖమ్మం సభలో పదివేల మందితో

# జనసేవా దళ్ కవాతు





జనసేవా దళ్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ పంజాల రమేష్

**ప్రజాపక్షం/వరంగల్ :** జనవరి 18న ఖమ్మం నగరంలో జరుగు సిపిఐ శతజయంతి ఉత్సవాల ముగింపు సభ సందర్భంగా ఖమ్మం పట్టణంలో పదివేల మంది జనసేవా దళ్ ఎర్ర దండు కార్యకర్తల యువ కమ్యూనిస్టుల కవాతు కథం తొక్కనున్నారని జనసేవా దల్ రాష్ట్ర కన్వీనర్ పంజాల రమేష్ తెలిపారు. వరంగల్ లో జరిగిన జనసేవా దల్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో మత ఉన్మాదం, విచ్ఛిన్నకర శక్తుల ఆగడాలు పెరిగి మహిళలపై దాడులు దౌర్జన్యాలు, అత్యాచారాలు వయస్సుతో నిమిత్తం లేకుండా రేపులు పెరిగిపోతున్నాయని, దళిత, గిరిజన, మైనార్టీలపై, అభ్యుదయ భావాజాలం కలిగిన రచయితలపై మనువాద హిందూ భావజాలం కలిగిన బిజెపి, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ లాంటి మతతత్వ పార్టీలు, ప్రజాస్వామ్యం అంటే నమ్మకం లేని శక్తులు వ్యక్తుల పట్ల ప్రజల్ని చైతన్య పరుస్తూ జనసేవా దళ్ కార్యకర్తలు ముందుకు సాగుతారని అన్నారు. కమ్యూనిస్టులకు కాలం చెల్లింది అని బూటకపు ప్రచారం చేసే పెట్టుబడిదారీ వర్గాలకు కనువిప్పు కలిగే విధంగా ఖమ్మం నగరంలో భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నామని, ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో శిక్షణ శిబిరాలను నిర్వహించి జనవరి 18న ఖమ్మం నగరానికి తరలించి దోపిడీన లేని సమసమాజ నిర్మాణం కోసం పోరాడే శక్తిగా రానున్న రోజుల్లో జనసేవా దళ్ నిర్మాణం దేశవ్యాప్తంగా చేస్తామని, అందుకోసం అందరూ ఖమ్మం తరలిరావాలని రమేష్ పిలుపునిచ్చారు.

### ట్రాఫిక్ రూల్స్‌ను ప్రతి ఒక్కరూ

# బాధ్యతాయుతంగా పాటించాలి

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్, రవాణా శాఖ సంయుక్త, ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ డాక్టర్ శబరీష్, ల పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత మాస ఉత్సవాలు, రోడ్డు భద్రత ట్రాఫిక్ రూల్స్ నిబంధన పై ప్రతి ఒక్కరిలో అవగాహన కార్యక్రమాలు, ప్రచారం నిర్వహించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని, సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి అన్నారు. అందులో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలోని అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేమం ఒకటే కాదు ట్రాఫిక్ రూల్స్ నిబంధనలు ప్రతి ఒక్కరి బాధ్యత అని అందరూ పక్కాగా పాటిస్తూ ఎదుటి వారు కూడా పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని మనము మన కుటుంబం పిల్లలకు ట్రాఫిక్ రూల్స్ నిబంధనలపై వివరించాలని సూచించారు. ఉద్యోగ విధులకు, ఇతర ప్రయాణాలు చేసే ముందు వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, కలెక్టరేట్‌లో అన్ని విభాగాల శాఖ అధికారులు వారి వారి క్షేత్రస్థాయి సిబ్బంది అందరికీ ప్రత్యేక సర్క్యులర్ జారీ చేసి నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని ,నో పార్కింగ్ జోన్ లో వాహనాలు పార్కింగ్ చేయకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్ ,రోడ్డు భద్రత సింబల్స్ నిషితంగా పరిశీలించి వాహనం నడపాలని, అతివేగంతో ప్రయాణం చేయకూడదని, పాదచారులు రోడ్డు దాటే క్రమంలో నిబంధనలు పాటించాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ నిబంధనలపై జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి దేశీ రామ్ నాయక్, ఉద్యానవన శాఖ అధికారి జి. మరియన్న, డిపిఆర్ఓ పి. రాజేంద్రప్రసాద్, మందుల శ్రీరాములు, వెంకటేశ్వర్లు, సంతోష్, తదితరులు మాట్లాడారు. అనంతరం క్షేమంగా చేరుకోండి... క్షేమంగా జీవించండి... అనే పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, ఎస్ఐలు అరుణ్ కుమార్, ప్రశాంత్, కలెక్టరేట్ సిబ్బంది ఏ.రవీందర్, నరేష్ రెడ్డి, ప్రదీప్, పాల్గొన్నారు.



## జగన్ నాయకులగూడెంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం జగన్‌నాయకుల గూడెం గ్రామపంచాయతీలో సంక్రాంతి పండుగను పురస్కరించుకోని మహిళలకు ముగ్గుల పోటిలు నిర్వహించారు.ఈందర్భంగా ఈకార్యక్రమానికి యుఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ సోలం రాధ సాగర్ దొర పటేల్ తాటి శ్రీను వునుక వేవేందర్ కారం రమేష్ యూత్ సభ్యలు పాల్గోని ముగ్గుల పోటీలు నిర్శహించారు.ఈసందర్భంగా మహిళలకు ప్రత్యేకంగా తాడు గుంజుడు ఆటకూడా నిర్వహించడం జరిగింది.ఈసందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళలు ఆటల్లో పాల్గోని శరీరపరంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని అమే అన్నారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వాహనాల వేలం

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్‌జిల్లా గూడూరు మండల కేంద్రంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ లో వివిధ కేసుల్లో సీజ్ చేయబడినటువంటి వాహనాలకు మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ సమక్షంలో బహిరంగ వేళ వేయబడుతుందని గూడూరు ఎక్సైజ్ సిఐ బిక్షపతి తెలిపారు.సందర్బంగా ఎక్సైజ్ సిఐ బిక్షపతి మాట్లాడుతూ వివిధ కేసుల్లో నల్ల బెల్లం నాటుసారాయి ప్రధాన కేసుల్లో పట్టుబడినటువంటి మూడు ఆటోలు 32 ద్విచక్ర వాహనాలు వేలం వేయబడును వేలంలో పాల్గోనేవారు స్వతహాగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూరులో ఉండబడినటువంటి వాహనాలు చూసి బహిరంగ వేళలో నాల్గోనాలని పిలుపునిచ్చారు.వాహనాలకు వేలంలో పాల్గోనేవారు వాహనం ధరలో సగం రూపాయలు ముందస్తు చెల్లించాలని తెలిపారు.మంగళవారం ఉదయం 10 గంటలలోపు చెల్లించి వేలంలో పాల్గోనాలని సిఐ తెలిపారు;

## కంఠాత్మకూర్‌లో ముగ్గుల పోటీలు

**ప్రజాపక్షం/నడికూడ :** నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామంలో ఏడో వార్డు మెంబర్ బుస్స తిరుపతి సంక్రాంతి పర్వదినం సందర్భంగా ముగ్గుల పోటీని ఏడో వార్డ్ లో మహిళ మణుల సభ్యుల సమక్షంలో పోటీని ఘనంగా నిర్వహించారు.న్యాయ నిర్ణీతగా కంఠాత్మకూరు సర్పంచ్ కొంగంటి తిరుపతి వ్యవహరించారు.కుల పెద్ద మనుషులు యూత్,పెద్ద సంఖ్యలో వచ్చి ముగ్గులు వేసిన వారికి మద్దతుగా నిలిచి ఏడో వార్డు మొత్తం పండుగ సందడి చేశారు.ఈ ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు,అవార్డు,వాటర్ బాటిల్స్ అందించారు.సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఏడవ వార్డులో ఈ ముగ్గుల పోటీలు నిర్వహించిన వార్డ్ మెంబరును అభినందిస్తూ,ఇలాంటి మంచి పనులు వార్డుకు చేసి మంచి పేరు తేవాలని తెలిపారు.బుస్స తిరుపతిని వార్డు ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో మామిండ్ల రమేష్,జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

## పదేళ్ల తప్పులు సరిచేస్తున్నాం..



**ప్రజాపక్షం/హనుమకొండ :** ప్రతిపక్ష నేత సిరికొండ, మాజీ ఎమ్మెల్యే దాస్యం మాటలపై ఫైర్ సంక్షేమం, అభివృద్ధితో పాటు గత సర్కార్ చేసిన తప్పులు సరిచేస్తున్న ప్రజాప్రభుత్వంపై ఓర్వలేని తనంతోనే ఆరోపణలు చేస్తున్నారని హన్మకొండ డీసీసీ ప్రెసిడెంట్ , కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఫైర్ అయ్యారు. తాజాగా మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, హన్మకొండ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ వ్యాఖ్యలను ఇనగాల శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు దిగుతోందని మధుసూదనాచారి అంటున్నారని, తమ ప్రభుత్వమే కక్ష సాధింపు చర్యలకు దిగితే.. మీ నేతలంతా జైల్లో ఉండేవారన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే 70వేల ఉద్యోగాలు భర్తీ అయ్యాయని, ఇన్ని ఉద్యోగాలు ఇచ్చిన రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలంటే.. ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి పదేండ్లు నిరుద్యోగులను మోసం చేసిన కేసీఆర్ ప్రతీ నిరుద్యోగి ఇంటి ముందు ముక్కు నేలకు రాయాలన్నారు. **శాస్త్రీయతలేని విభజన..:** జిల్లాల విభజన అస్తవ్యస్తంగా చేశారని, శాస్త్రీయత లేకుండా విభజించారని ఇనగాల వెంట్రామ్ రెడ్డి అన్నారు. మీరు చేసిన ఘన కార్యాన్ని ప్రజలే తిరస్కరిస్తున్నారని, అందుకే జిల్లాల పునర్ విభజన చేసేందుకు ప్రభుత్వం రెడీ అయిందని పేర్కొన్నారు. చారిత్రక వరంగల్ నగరంలో ఏ చౌరస్తాకైనా తాను మా ఎమ్మెల్యేలను తీసుకొని వస్తానని, మీరు రెడీనా అంటూ సవాల్ విసిరారు. **వందేళ్లు నిలిచేలా పనులు..** మేడారం జాతర పనులు పూర్తికాలేదని మాట్లాడుతున్న వారు అక్కడికి వెళ్లి చూడాలని ఇనగాల సూచించారు. 250 కోట్లు కేటాయించారని, అందులో 150 కోట్లు జాతర కోసమని, చేపట్టిన పనులు 95శాతం పూర్తయ్యాయని చెప్పారు. ప్రభుత్వానికి వస్తున్న ఆదరణను ఓర్వలేక ఫ్రస్టేషన్ తో మతితప్పి అడ్డగోలుగా మాట్లాడితే ఓరుకోమని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హెచ్చరించారు. **ఆనాడు మీరు చేసింది మరిచారా..?** జర్నలిస్టులపై కేసులంటున్న బీఆర్ఎస్ నాయకులు 2014 లో అధికారం రాగానే టీవీ 9, ఏబీఎన్ ఆంధ్ర జ్యోతిపై కక్ష సాధించిన విషయం మరిచారా అంటూ ప్రశ్నించారు. నమస్తే తెలంగాణ పత్రికను లాక్కున్నారని, మోజో టీవీని కనుమరుగు చేసి ఆ జర్నలిస్ట్ లందరిని రోడ్డున పడేసింది గుర్తులేదా అంటూ నిలదీశారు. జర్నలిస్టులపై ప్రభుత్వం కేసులు పెట్టలేదనే విషయాన్ని ప్రతిపక్ష నేతలు గుర్తుంచుకోవాలని, ఐఏఎస్ అసోసియేషన్ నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. చట్టం తనపని తాను చేసుకుంటూ పోతోందని, దాన్ని ప్రభుత్వానికి ఆపాదించడం సరికాదన్నారు.

## ఎన్పీడిసిఎల్‌కు ప్రతిష్టాత్మక 'ఇప్పాయి పవర్ అవార్డ్–2026'



**ప్రజాపక్షం/హనుమకొండ :** నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ మరో అంతర్జాతీయ స్థాయి గుర్తింపును దక్కించుకుంది. ఇండిపెండెంట్ పవర్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఇప్పాయి) వారు ప్రకటించిన ఇప్పాయి పవర్ అవార్డ్స్ 2026 లో ఎన్పీడీసీఎల్ 'ఇన్నోవేషన్ అవార్డు'ను కైవసం చేసుకుంది. ఈ నెల 10వ తేదీన కర్ణాటకలోని బెల్గాంలో జరిగిన 26వ 'రెగ్యులేటర్స్, పాలసీమేకర్స్ రిట్రీట్' కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ సీఈ (ప్రాజెక్ట్స్) సురేందర్ ఈ అవార్డును అందుకున్నారు. శుక్రవారం హన్మకొండ, నక్కలగుట్టలోని కార్పొరేట్ కార్యాలయంలో సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డికి సీఈ (ప్రాజెక్ట్స్) సురేందర్ ఈ అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ఎన్పీడీసీఎల్‌లో ప్రవేశపెట్టిన వినూత్న సాంకేతిక పద్ధతుల వల్లే ఈ అవార్డు దక్కిందని తెలిపారు. ముఖ్యంగా ఏఐ రిస్క్ ప్రిడిక్షన్ మోడల్ కృత్రిమ మేధస్సు ద్వారా విద్యుత్ సరఫరాలో తలెత్తే ముప్పులను ముందుగానే పసిగట్టడం.
రియల్‌టైమ్ ఫీడర్ మానిటరింగ్ సిస్టమ్ అని, సంస్థలోని 17 సర్కిళ్లలో దీనిని ఏర్పాటు చేశామని, దీని ద్వారా ఫీడర్ల పనితీరును క్షణక్షణం పర్యవేక్షిస్తూ అంతరాయాలను వెంటనే సరిదిద్దుతున్నామని చెప్పారు. ఫాల్ట్ పాసేజ్ ఇండికేటర్స్ (ఎఫ్పీఐస్): 33కేవి, 11కేవి సుదూర లైన్లలో వీటిని అమర్చడం వల్ల, లైన్ మొత్తం వెతకాల్సిన అవసరం లేకుండా ఎక్కడ సమస్య ఉందో వెంటనే గుర్తించి విద్యుత్ పునరుద్ధరణ చేపడుతున్నామన్నారు.వినియోగదారుల చెంతకు విద్యుత్ సేవలు విషయములో వినియోగదారులతో నేరుగా సత్ సంబంధాలు మరింత మెరుగు పరుచుకోవడానికి ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి , మంగళ , బుధ శని వారాల్లో ప్రజా బాట , పొలం బాట కార్యక్రమాలు చేపడుతూ వినియోగదారుల్లో విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వివరిస్తూ చైత్యనం కల్పిస్తున్నామని ఈ సందర్భంగా వివరించారు.

## ఘనంగా ముగ్గుల పోటీలు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** హనుమకొండ జిల్లా గోపాల్పూర్ అరుణోదయ కాలనీలో అరుణోదయ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు 70 మంది మహిళలు అందమైన రంగవల్లులు వేసి సంక్రాంతి గొప్పదనం తెలిపేలా ముగ్గులు వేశారు అనంతరం అరుణోదయ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు నల్లూరి మధుసూదన్ మరియు ప్రధాన కార్యదర్శి జాటోత్ రతన్ సింగ్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాల గొప్పవని సంక్రాంతి పండుగ తెలుగు వారి పెద్ద పండుగని ముత్యాల ముగ్గుల ద్వారా మన సంస్కృతి సంప్రదాయాలు ఇప్పటి తరం కి ప్రతిబింబం చేస్తాయని తెలిపారు ప్రతి ఒక్కరు చక్కనైన ముగ్గులు వేసి కాలనీకి వన్నె తెచ్చారని తెలిపారు అరుణోదయవెల్ఫేర్ సొసైటీ చేస్తున్న కార్యక్రమాలు ఎనలేనివని అంతర్గతంగా దాగి వున్న శక్తులను వెలికి తీయడానికి ముగ్గుల పోటీలు ఎంతగానో దోహద పడతాయని గౌరవాధ్యక్షులు పోరిక రాజారాం నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సబ్బని శ్రీనివాస్ సంయుక్త కార్యదర్శి తాటికొండ శ్రీనివాస్ శివకుమార్ మాజీ అధ్యక్షులు బొట్ల ఆంజనేయులు మాజీ జి ఎస్ ఇనుగాల సుదర్శన్ నల్లూరి శ్రీనివాస్ రాజేష్ పోతు రమణ రెడ్డి లక్ష్మణ్ నాయక్ వేణు తదితరులు పాల్గొన్నారు సాయంత్రం వేళ బహుమతులను ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతల ఇళ్లకు వెళ్లి స్వయంగా కమిటీ సభ్యులు అందజేసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు

## క్రీడలతోతనే యువతకు మానసిక ఉల్లాసం



**ప్రజాపక్షం/ఆత్మకూరు:** యువతకు క్రీడలతోనే మానసిక ఉల్లాసం ఉంటుందని ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు అన్నారు. శుక్రవారం ఆత్మకూరులో భోగి, సంక్రాంతి, కనుమ సందర్భగా గ్రామస్థాయి క్రీడలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. హన్మకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రాం రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ప్రోత్సాహంతోనే గ్రామ స్థాయి కబడ్డీ, వాలీబాల్ క్రీడలు నిర్వహించినట్లు తెలిపారు. డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ప్రోత్సాహంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని, గెలుపొందిన క్రీడాకారులు కుక్కల రమేశ్, రజనీకాంత్‌ల టీమ్‌ను అభినందించి నగదు బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు బయ్యా కుమార్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తనుగుల సందీప్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుండెబోయిన శ్యామ్, కాంగ్రెస్ నాయకులు సుగ్రీవ్, యూత్ నాయకులు వీరేందర్, నవీన్, రోహిత్, మణికంఠ, రజనీకాంత్, కక్కు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు జీవన విధానానికి ప్రతీక కనుమ

**ప్రజాపక్షంట/హనుమకొండ టౌన్ :** కనుమ పర్వదినం మన రైతు జీవన విధానానికి ప్రతీక అని సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ అన్నారు.వ్యవసాయానికి ప్రాణం పోసే గోవులను గౌరవించడమే కనుమ యొక్క అసలైన భావనని,గోవులు లేకుండా పంటల సాగు, పల్లె జీవనం ఊహించలేమని,రైతు కుటుంబానికి గోవు ఒక కుటుంబ సభ్యురాలేనని పేర్కొన్నారు.పాలతో పాటు ఎరువు, ఇంధనం, వ్యవసాయ సహాయం అన్నీ గోవుల ద్వారానే లభిస్తున్నాయన్నారు.అందుకే కనుమ నాడు గోవులను అలంకరించి పూజించటం ఆనవాయితీగా వచ్చిందన్నారు.ఇది కృతజ్ఞత భావానికి నిదర్శనమని వివరించారు.పిల్లలకు గోవుల ప్రాముఖ్యత తెలియజేయడానికి కూడా ఈ పూజ ఉపయోగపడుతుందన్నారు.ప్రకృతి, పశువులు, మనుషుల మధ్య అనుబంధాన్ని కనుమ గుర్తు చేస్తుందన్నారు.
ఈ సంప్రదాయాన్ని ప్రతి ఒక్కరూ గౌరవంగా కొనసాగించాలన్నారు.

## క్రిస్టల్ కంపెనీ వారి సహకారంతో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**ప్రజాపక్షం/ములుగు:** సంక్రాంతి పండగ పురస్కరించుకొని అబ్బాపూర్ గ్రామ పంచాయతీలో వెంకటేశ్వర ఫర్టిలైజర్ ఆధ్వర్యంలో క్రిస్టల్ కంపెనీ వారు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ తప్పెట్ల రాజేందర్, ఉప సర్పంచ్ అన్న తిరుపతి, వార్డు సభ్యులు పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తప్పెట్ల రాజేందర్ మాట్లాడుతూ క్రిస్టల్ కంపెనీ వారు ముగ్గుల పోటీలు నిర్వహించడం సంతోషకరమైన విషయమని ఆయన తెలిపారు. అదేవిధంగా ఉప సర్పంచ్ అన్న తిరుపతి మాట్లాడుతూ సంక్రాంతి పండగ సందర్భంగా కంపెనీ వారు అబ్బాపూర్ గ్రామంలో నిర్వహించడం అభినందనీయమని, గ్రామానికి తోడ్పడిన క్రిస్టల్ ప్రతినిధులను గ్రామ పంచాయతీ సన్మానం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రిస్టల్ కంపెనీ సభ్యులు డీలర్ సుంకరి రాజేందర్, భూస ప్రవీణ్, ఆకుతోట చంద్రమౌళి, క్రిస్టల్ కంపెనీ సభ్యులు నక్క రాజు, అన్న రాజు, మహిళలు, యువకులు విద్యార్థులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం రవాణా శాఖ జనగామ ఆధ్వర్యంలో జనగామ చౌరస్తాలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంవీఐ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో వాహనం నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డ్రైవర్లకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సమద్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన రీజినల్ డైరెక్టర్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** మునిసిపల్ ఎన్నికలలో భాగంగా రీజినల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, వరంగల్ షాహిద్ మసూద్ శుక్రవారం భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సంబంధించిన పనుల యొక్క పురోగతిని, పనుల వివరాలను భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ కే.ఉదయ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పి.సునీల్ కుమార్, మున్సిపల్ ఆఫీస్ మేనేజర్ సుభాష్ కుమార్,కార్యాలయపు అధికా రులు సిబ్బంది పాల్గొన్నారు.

## మేడారంలో డిజిఒఎస్, ములుగు జిల్లా గోడపత్రిక ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ములుగు:** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా గోడపత్రిక, టేడపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణను ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర ఐఏఎస్‌చే శ్రీ సమ్మక్క సారలమ్మ సన్నిధిలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టిజిఓ అసోసియేషన్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ మేడారం జాతరకు ప్రతి అధికారి బాధ్యతగా నిర్వహిస్తు భక్తులకు ఎలాంటి ఆటంకం కలుగకుండా వారికి కేటాయించిన విధులను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిజిఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎం సంపత్‌రావు(అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్), సెక్రటరీ కందుల జీవన్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి రాజు, జాయింట్ సెక్రటరీ రాజేశ్వరరావు, డిఆర్‌డిఓ శ్రీనివాస్‌రావు, కొమురయ్య, యశ్వంత్, ప్రశాష్‌రెడ్డి, కరిష్మా, రఫిక్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/రాయపర్తి:** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కనుమ పండగ రోజు మండలంలోని పేరికేడు గ్రామంలో నిర్వహించుకునే శ్రీ అమృత లింగేశ్వర మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, ఇపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, వర్ధన్నపేట ఐఏఎంసి మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డిలు పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ తీగల సాయిలు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పెండ్లి మహేందర్ రెడ్డి, బాలునాయక్, తండా సర్పంచ్ భూక్య శ్రీదేవి సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు రెంటాల గోవర్ధన్ రెడ్డి, మందాటి సుదర్శన్ రెడ్డి, వర్ధన్నపేట ఏఎంసి డైరెక్టర్ పుల్లూరి దామోదర్, మండల మహిళా అధ్యక్షురాలు ఊగ మునిత, ఉప సర్పంచ్ దూరిశెట్టి రమేష్, సుతారి యాదగిరి, తీగల సాయిలు, ఇల్లందుల భగవాన్, ఐరెడ్డి ఎల్లా రెడ్డి, కిషన్ నాయక్, గోపాల్ నాయక్, డిజే శ్రీను, సేనాధిపతి, రహీమ్,తదితరులు పాల్గొన్నారు.

## ఒకే కుటుంబంలో ముగ్గురు అక్కాచెల్లెళ్లకు ప్రభుత్వ ఉద్యోగాలు



**ప్రజాపక్షం/కాజీపేట :** హనుమకొండ జిల్లా కాజీపేట మండలం లోని కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన మాకుల లక్ష్మి నర్సయ్య కూతుర్లు ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. నేటి పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించడం ఎంతో కష్టంతో కూడుకున్న పని. అలాంటిది ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కచెల్లెళ్లు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. మాకుల నర్సయ్య, లక్ష్మి దంపతులకు నలుగురు కుమార్తెలు కాగా, అందులో ముగ్గురు ప్రభుత్వ కొలువులు సాధించి తల్లి దండ్రుల కష్టానికి తగిన ఫలితాన్ని అందించారు. వివరాల్లోకి వెళితే మాకుల నర్సయ్య, లక్ష్మి దంపతుల పెద్ద కుమార్తె మాకుల రజిని గతంలో సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేసి, ప్రస్తుతం గృహిణిగా ఉండగా మిగిలిన ముగ్గురు సోదరీమణులు ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. రెండవ కుమార్తె మాకుల శ్రీలత రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మూడవ కుమార్తె మాకుల శ్వేత, తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ పిజిటిగా పనిచేస్తున్నారు. చివరి కుమార్తె మాకుల సృజన, ఇటీవల ల్యాబ్ టెక్నీషియన్‌గా ఎంపికై ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించారు. కుమార్తెల స్పందన ఈ విజయంపై వారు సంతోషం వ్యక్తం చేస్తూ. మేము ఈ స్థాయికి చేరుకోవడానికి తమ తల్లిదండ్రులైన నర్సయ్య, లక్ష్మి ల దీవెనలే ప్రధాన కారణమని , పెళ్లి తర్వాత తమ భర్తలు అందించిన ప్రోత్సాహం, సహకారం వల్లే మేము చదువుపై దృష్టి పెట్టి ఈ ప్రభుత్వ ఉద్యోగాలను సాధించగలిగాము అని తెలిపారు. అమ్మాయిలను చదివిస్తే అద్భుతాలు సృష్టిస్తారని మాకుల నర్సయ్య కుమార్తెలు నిరూపించారు. ఒకే ఇంట్లో ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులు ఉండటం పట్ల బంధుమిత్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బెల్లం దుకాణం ప్రారంభించిన సర్పంచ్ సతీష్




**ప్రజాపక్షం/కమలాపూర్:** శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతీ, జాతర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించే వేలంపాటలో భాగంగా ఏర్పాటు చేసిన ఎత్తు బంగారం బెల్లం, చక్కెర దుకాణం కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పబ్బు సతీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ.... జాతరలో వేలంపాట ప్రకారం నిర్ణయించిన ధరల ప్రకారమే విక్రయాలు కొనసాగించాలని నిర్వహకులకు సూచించారు. సమ్మక్క సారలమ్మ జాతర విజయవంతం చేసేందుకు మండల ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ వనదేవతల ఆశీస్సులు ప్రజలకు ఎంతో శుభాలు కలగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ సమ్మక్కసారలమ్మ జాతర కమిటి చైర్మన్ చేరాల రోహిత్, మాజీ సర్పంచ్ శనిగరపు సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చందుపట్ల నరసింహ రెడ్డి, వార్డు మెంబర్లు ఎండపల్లి మల్లారెడ్డి, పుల్ల శ్రీనివాస్, మాట్ల ఐలయ్య, అనిల్, అశోక్, మునేందర్, పున్నం చందర్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు మండలంలో సంక్రాంతి సంబరాలు

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రం 41గ్రామపంచాయతీలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఊరువాడ లోగిళ్ళలో రంగవల్లులతో నిండిపోయాయి వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో తో పాటు గూగూరు మండల గ్రామపంచాయతీలలో గురువారం సంక్రాంతి పండుగ సందర్భంలో ఉదయమునే ఇంటి ముందు ఆకిళ్లలో రంగురంగుల ముగ్గులు వేసి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.వివిధ గ్రామసర్పచ్‌లు బోద్దు గోండ బండికృష్ణ తీగలవేణి దారవత్ రాజు అప్పరాజు పల్లి అజ్మీర భరత్ సీతానాగరం భూక్య మంగీలాల్ దుబ్బగూడెం దారావత్ బాలజీ గాజులగట్టు బట్టు మౌనిక సుధీర్ ఎర్రకుంట తండా గుగులోత్ సరిత రాజశేఖర్ దామరవంచ సనుప సుజాత సదర్శన్ గ్రామ పంచాయతీ ప్రజలు సఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.అదేవిధంగా గూడూరు మండల వ్యాప్తంగా 41 గ్రామపంచాయతీలో డుం డుం బసవన్నలతో ఊరువాడకులాహలంగా మారగా యువత ఖాళి స్థలాల్లోకి వెళ్లి పతంగులు ఎగురవేస్తూ సంతోషం వ్యక్తం చేశారు.

## వ్యవసాయ రంగానికి ప్రతీక సంక్రాంతి పండుగ



**ప్రజాపక్షం/మంగపేట:** వ్యవసాయ రంగానికి ప్రతీక మకర సంక్రాంతి పండుగ అని సంక్రాంతి పండుగను పంటలు చేతికి వచ్చేవేళ నిర్వహించుకోవడం తరతరాలుగా వస్తున్న ఆచారం అని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. గురువారం మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా వికాస్ అగ్రి పౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ, వరునుడు సకాలంలో కరుణించి వర్షించి పంటలు బాగా పండి రైతు సంతోషంగా ఉన్నప్పుడే నిజమైన సంక్రాంతి అని అన్నారు. ఆర్థికంగా కుదేలైన వ్యవసాయ రంగాన్ని అన్ని విధాలుగా ఆదుకునేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సన్నధాన్యానికి బోనస్ సాగునీటి వనరుల సామర్థం పెంపు రైతు భరోసా వంటి పథకాలు వ్యవసాయ రంగానికి ఉద్దీపన ఇస్తాయని సాంబశివరెడ్డి అన్నారు.

అనంతరం గంగిరెద్దు విన్యాసాలు హరిదాసు కీర్తనలు సాంబశివరెడ్డి బృందం తిలకించింది. ఈ సందర్భంగా గంగిరెద్దు గోవుకి సాంబశివరెడ్డి స్నేహలత దంపతులు బియ్యం అరటి పండ్లు తినిపించి నూతన వస్త్రలను నగదు కానుకలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో వికాస్ అగ్రి ఫౌండేషన్ డైరెక్టర్లు జెడ్డి పూర్ణ ప్రసాద్, శెట్టిపల్లి తిరుపతిరావు, సాంబశివరెడ్డి, కుటుంబ సభ్యులు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి క్రీడాకారులకు గుర్తించి ఉన్నత శ్రేణిలో చేర్చడమే లక్ష్యం



**ప్రజాపక్షం/వేలేరు :** గ్రామస్థాయిలోని క్రీడాకారులను గుర్తించి క్రీడా రంగాలలో రాణించిఉన్నత శ్రేణిలో చేర్చడమే నాలక్ష్యమని చింతల తండ సర్పంచ్ మాలోతు రాజు తెలిపారు.ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మంగళవారం చింతలతండలో గ్రామస్థాయి క్రికెట్ క్రీడలను ప్రరాంబించారు క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి రూ,5000/ద్వితీయ బహుమతి రూ,3000/ అందిచడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ భాస్కర్,వార్డు సభ్యులు స్రవంతి,సంపత్,మాజీఎంపిటిసి సాంబరాజు,గ్రామశాఖ అధ్యక్షుడు రమేష్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పులి సంచరిస్తున్నట్లు వదంతులు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని బోనకొల్లూరు గ్రామ పరిసర ప్రాంతాలలో పులి సంచరిస్తున్నట్లు వదంతులు వినిపిస్తున్నాయి. ఒక మామిడి తోటలో పులి ఆనవాళ్లు, వాటి పిల్లల అడుగులు రైతులు గుర్తించారు. ఈ సంఘటనతో గ్రామంలోని రైతులు వ్యవసాయ పొలాల వద్దకు వెల్లాలంటే జంకుతున్నారు. ఈ విషయమై అటవీశాఖ అధికారులు ఈ ప్రాంతానికి వెళ్లి పులి అడుగులను పరిశీలించినట్లు తెలిసింది. రైతులు ఎవరు భయాందోళనలకు గురి కావాల్సిన అవసరం లేదని అవి పులి అడుగులు కావని స్పష్టం చేశారు. రైతులు ఒంటరిగా కాకుండా నలుగురైదుగురు కలిసి వెళ్లాలన్నారు. ఎలాంటి అనుమానం వచ్చినా వెంటనే తమకు సమాచారం అందించాలని అటవీశాఖ అధికారులు రైతులకు సూచించారు.

## మోసపు మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ఇటీవల సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల ద్వారా నేను ఇది నకిలీ అనుకున్నాను, కానీ రూ.5వేలు వచ్చాయి అనే సందేశాలు విస్తృతంగా ప్రచారం అవుతున్నాయని ఎస్ఐ సృజన్‌కుమార్ ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మెసేజ్‌లలో ఉన్న లింక్‌లను క్లిక్ చేస్తే మొబైల్ ఫోన్ హ్యాక్ అయ్యే ప్రమాదం ఉందని కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఏవైనా అనుమానాస్పద ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు, సైబర్ క్రైం హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

## ప్రజాదరణ ఆశ్రమ నిర్వాహకులు గాదె ఇన్నయ్య తల్లి మృతి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మా ఇల్లు ఆశ్రమం నిర్వాహకుడు గాదె ఇన్నయ్య ఇంట్లో విషాదం నెలకొంది. మండలంలోని సాగరం గ్రామంలో ఇన్నారెడ్డి గృహంలో ఆయన తల్లి థెరిసామ్మ (93) అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది. దీంతో పోలీసుల అదుపులోనే ఇన్నయ్య ఉండడంతో బెయిల్ కోసం 48 గంటల పూచీకత్తుపై రావడం జరుగుతుందని, ఇన్నారెడ్డి వచ్చిన తర్వాత శనివారం అంత్యక్రియలు జరుగవచ్చని గ్రామస్థులు తెలిపారు.

## ఇంటింటికీ గృహజ్యోతి శుభాకాంక్షల లేఖలు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** స్టేషన్‌ఘనపూర్ మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం విద్యుత్ సిబ్బంది ఇంటింటికి తిరిగి గృహజ్యోతి, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు శుభాకాంక్షల లేఖలను పంపిణి చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకంపై అవగాహన కల్పిస్తూ ఉప ముఖ్యమంత్రి, విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పంపిన నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షల లేఖలను అందజేశారు. కార్యక్రమం ఏఈ పగిడిముంతల శంకర్ పర్యవేక్షణలో జరుగడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫోర్మెన్ రాజేందర్, లైన్‌మెన్ శ్రీధర్, పాషా, అసిస్టెంట్ లైన్‌మెన్ నాగరాజు, అశోక్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కనువిందు చేసిన బోనాల వేడుక

ప్రజాపక్షం/గూడూరు: మండంలోని మచ్చర్ల శివారు అటవీప్రాంతంలో దేవుని గుట్ట వద్ద శ్రీ మల్లిఖార్జున స్వామి జాతర ఎల్లమ్మ జాతర సందడి శుక్రవారం కూడా జోరుగా సాగింది.సంక్రాంతి పర్వదినాన్నిపుర ష్కరించుకోని ఈ నెల 13 నుండి ప్రారంభమైన ఈ జాతరలో మచ్చర్ల అటవీప్రాంతం జనారణ్యంగా మారి పోయింది.గుట్టమీద గుడిలో రెండు రోజుల పాటు వుడుకలు నిర్వహించిన మచ్చర్ల యాదవసంఘం ప్రతి నిధులు ఈనెల 15న మల్లిఖార్జునస్వామి మడేలమ్మ కేతమ్మల కళ్యాజోత్సవం ఘనంగా నిర్వహించారు.15న గురువారం రోజున మల్లిఖార్జునస్వామి పట్నం వేయుట మల్లిఖార్జునస్వామి మహోత్సవము మల్లిఖార్జునస్వామి భోనము మల్లిఖార్జునస్వామి పట్నం తోక్కుట దీక్ష విరమణ తీర్థప్రనసాదములు ఘనంగా చేశారు. రాత్రి ఎల్లమ్మ తల్లి వద్ద గ్గ కథలు కాల క్షేపము మైలలు తీయుట నిర్వహించారు.అదే రోజు రాత్రి తమమకాంను గుట్ట కాకిందికి మార్చారు భభక్తజనసందోహం జయజయధ్వానాల మధ్య గుట్ట కింద ఎల్లమ్మతల్లి కొలువుదీరిన వేదిక వద్ద అదేరాత్రి నుండి పూజులు చేపట్టారు. ఓగ్గు కథలతో సందడి చేసారు. అదే క్రమంలో శుక్రవారం ఉదయం నుండి ఎల్లమ్మ తల్లికి మొక్కులు తీర్చుకునేందుకు వనభోజనా లుకార్యక్రమంలో పాల్గెనేందుకు పలు ప్రాంతాల నుండి పెద్ద ఎత్తునజనం తరలివచ్చారు. మండల కేంద్రానికి సుమారు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈజాతర స్థలానికి మోటరు వాహనాలు ఎడ్లబండ్లపై కొందరు తరలిరాగా కాలి నడకన మరికొంత మంది పిల్లజల్లతో తరలివచ్చారు. ఎల్లమ్మ తల్లి వద్ద ఏర్పాటు చేసిన జలప పందిళ్ల కింద పట్నాలు వేసి సాంప్రదాయరీతిలో పూజులు జరిపారు.మేకపోతు పను మత్త కొలిపిన పూజారులు అమ్మవారి మహిమను భక్తు ముందు ప్రదర్శించారు.ఆ తర్వాత ఎల్లమ్మ తల్లికి బద్దిపోచమ్మ తుల్లలకు భక్తులు భక్తి పారవశ్యంమధ్య బోనాలు సమర్పించారు. మచ్చర్ల జాతరు ను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ గురువారం శ్రీమల్లిఖార్జునస్వా మి వారి దర్శించుకని ముక్కలు చెల్లించుకున్నారు. జా తరలో ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు చోటు చేసుకోకుండా గూడూరు సిఐ సూర్యప్రకా ష్ ఎస్సై గిరిధర్‌రెడ్డి ముందుస్తు జాగ్రత్తలు తీసుకున్నా రు.



**మచ్చర్ల మల్లిఖార్జునస్వామి జాతర ముగింపు**

మహబూడబాబాద్ జిల్లా ఏజెన్నీ ప్రాంతంలో గత 50 సంవత్సరాలుగా కొనసాగుతున్న మచ్చర్ల మల్లన్న జాతర ప్రతి సంక్రాంతి పర్వదినాన్ని పురిస్కరించుకొని ఈనెల 13న జాతర ప్రారంభమై శుక్రవారం సాయంత్రానికి జాతర ముగింపు పలికింది.మచ్చర్ల అడవుల్లో నాటుగు రోజులపాటు జోరుగా సాగిన మల్లిఖార్జున స్వామి జాతర శుక్రవారం నాటితో ముగిసింది.ప్రతి సంవత్సరం మచ్చర్ల యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈజాతర నిర్వహిస్తారు. ఈసారి కూడా మాదవ సంఘం జాతరపై ప్రత్యేక దృష్టిని సాధించడం విశేషం జాతర వచ్చే హక్తులకు ఎలాంటి సంఘటనలు జరుగ కుండా వాలంటీర్లను ఏర్పాటు చేయడం జరిగిందని యాదవ సంఘం పెద్దలు తెలిపారు.

## ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలి

ప్రజాపక్షం/జనగామ టౌన్: త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అధికారులు అని ఏర్పాట్లను సజావుగా చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మున్సిపల్ రిజర్వేషన్ ప్రక్రియపైన శుక్రవారం సంబంధిత అధికారులతో కలెక్టర్ మినీ కాన్ఫరెన్ హాల్‌లో రివ్యూ తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శక విధానం ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలను నిస్పక్షపాతంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కేశిరెడ్డిపల్లిలో ఘనంగా ముగ్గుల పోటీలు

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండలంలోని కేశిరెడ్డిపల్లిలో నీల క్లిక్ (వీడియో, ఫోటోగ్రఫీ) వ్యవస్థాపకుడు నీల రాజు ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలను పురస్కరించుకుని ముగ్గుల పోటీలను శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సర్పంచ్ ఆరె రవి కుమార్, ఉప సర్పంచ్ చింతల రాజులు హాజరయ్యారు.

ఈ పోటీలలో యువతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వేణుగోపాల్, మహేష్, అరుణ, తిరుపతి, భాస్కర్, ప్రభాకర్‌రెడ్డి, భాస్కర్, ప్రభాకర్, అంజుమ్, సుమ, రమ, తదితరులు పాల్గొన్నారు.

## స్పందించిన అధికారులు

### సెంటర్ లైట్లు అమర్చారు

ప్రజాపక్షం/గోవిందరావుపేట: పసర గ్రామ పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారి సెంట్రల్ లైటింగ్ కొన్ని రోజులుగా రాకపోవడం వల్ల ప్రయాణికులు గ్రామస్తులు ఇబ్బందులకు గురయ్యారు గ్రామస్తులు అధికారులకు చెప్పినప్పటికి పట్టించుకోకపోవడం వల్ల కొన్ని రోజులుగా వీధిలైట్లు రాకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు దీనిపై ప్రజలు అనుకుంటుండగా ప్రజాపక్షం రిపోర్టర్ స్పందించి పేపర్లో ప్రచురణ చేయడం వల్ల అధికారులు స్పందించి వీధిలైట్లు ఏర్పాట్లు చేశారు దీనిపై గ్రామస్తులు ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు.

## కన్నుల పండువగా గోదా రంగనాథుల కల్యాణం

ప్రజాపక్షం/తొర్రూరు: ధనుర్మాస మాసోత్సవాలను పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో వికాస తరంగిణి శాఖ ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో స్థానాచార్యులు ఓలేటి యాదగిరాచార్యులు, ఆలయ అర్చకులు ఆరుట్ల శ్రీకాంతాచార్యులు, రఘునాథాచార్యులు శ్రీగోదారంగనాయకుల కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా అంగరంగ వైభవంగా నిర్వహించారు.



ఈ కల్యాణ వేడుకలో విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, మధుపర్కం, యజ్ఞోపవిత ధారణ, జిలకర్రబెల్లం, మాంగళ్యసూత్ర ధారణ, తలంబ్రాలు, మాల సమర్పణ పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ సూర్నం రామనర్సయ్య, ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ కుందూరు రాజేందర్‌రెడ్డిలు ఆలయంలో భరతనాట్యం వేడుకలు, భగవద్గీత భక్తిగీతాలు ఆలపించిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముందు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ కుందూరు గీతా రాజేందర్‌రెడ్డి, తమ్మెర లక్ష్మి నర్సింహారావు, డాక్టర్ కిరణ్‌కుమార్, కొత్త యాదగిరిరెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, ఉపేందర్, మోహన్‌రెడ్డి, కృష్ణమూర్తి, చలువాది సత్యనారాయణ, తమ్మెర వీరభద్రరావు, తమ్మెర విశ్వేశ్వర్‌రావు, ఇమ్మడి రాంబాబు, శంకర్, ప్రభాకర్, ముదుపు రవీందర్, కోనె నటరాజ్, రాంమూర్తి, కుందూరు గీతారెడ్డి, ప్రసూన, అనుపమ, విజయలక్ష్మి, రేణుక, శోభ, శశికళ, ఇందిర, ఆలయ కమిటీ సభ్యులు, వికాస తరంగిణి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనతోనే రోడ్డు ప్రమాదాలు

ప్రజాపక్షం/భూపాలపల్లి : ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన వల్లనే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు అన్నారు. భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో భూపాలపల్లి పోలీస్ ప్రధాన కార్యాలయంలో, అట్లాగే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉద్యోగులకు రోడ్డు భద్రత నియ మాలపైఅవగాహన కార్యక్రమం నిర్వహించారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెరుగుతున్న రోడ్డు ప్రమాదా లకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనేనని తెలిపారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు, ఇతర వాహనాల్లో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.చిన్న నియమాలుగా కనిపించినప్పటికీ,ప్రమాద సమ యంలో ప్రాణాలను కాపాడే అత్యంత కీలక భద్రతా చర్యలని ల్ వివరించారు. అధిక వేగంతో వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ వాహనం నడపడం వంటి ప్రమాదకర అలవాట్లను పూర్తిగా నివారించాలని కోరారు. అలాగే ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు సంకేతా లను తప్పనిస రిగా పాటిస్తూ వాహనాలు నడిపితే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఉద్యోగులు ముందుగా రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని అడిషనల్ ఎఎస్పీ,డిఎస్పీ పిలుపునిచ్చారు. అనంతరం రోడ్డు భద్రత నియమాల ను తప్పనిసరిగా పాటిస్తూ, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని ఉద్యోగులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్ ఓ మధుసూదన్, డీఈవో రాజేందర్, కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## జాతరకు పోటెత్తిన భక్తజనం

ప్రజాపక్షం/పాలకుర్తి: మండలంలోని బమ్మెర గ్రామశివారులో పరతి ఏటా జరిగే ఆలేటి ఎల్లవ్వ తల్లి జాతరకు భక్తజనం పోటెత్తింది. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల ప్రజలతోపాటు వరంగల్, హన్మకొండ, సూర్యపేట, జనగాం జిల్లాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలి భారీ సంఖ్యలో తరలివచ్చి ఉదయం నుంచి సాయంత్రం వరకు అమ్మవారికి పూజలు నిర్వహించారు.జాతరలో వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య పర్యవేక్షణలో సీఐ జానకీరామ్‌రెడ్డి, ఎస్ఐలు పవన్‌కుమార్, సృజన్‌కుమార్, రాజు, లింగారెడ్డి, యాకూబ్ హుస్సేన్‌ల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బమ్మెర గ్రామ సర్పంచ్ రమ్య ప్రశాంత్, అయ్యంగారిపల్లి సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ మంజుల భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరులో గోవుల శోభయాత్ర

ప్రజాపక్షం/తొర్రూరు : డివిజన్ కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి గోశాల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కనుమ పండుగ సందర్భంగా శుక్రవారం పెద్ద సంఖ్యలో గోవులతో అమ్మాపురం రోడ్డు నుండి తొర్రూరు బస్టాండ్ సెంటర్ మీదుగా గోశాలకు గోవులతో శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గోశాల నిర్వాహకులు, గో ప్రేమికులు మాట్లాడుతూ పండుగ సందర్భంగా గోవులను పూజించడం ఎంతో ఆనందంగా భావిస్తామన్నారు. రైతులు తమ వ్యవసాయానికి ఆధారమైన వృషభాలను, పాడినిచ్చే గోవులను ప్రత్యేకంగా అలంకరించి పూజించేవారని చెప్పారు. దారం కుమారస్వామి తన బైక్‌పై సౌండ్ సిస్టంట్‌తో పట్టణంలో పలు వీధుల్లో గోమాత గురించి తెలిపే విధంగా గోమాత పాటలతో శోభయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గో ప్రేమికులు, గోశాలకు సహకరించేవారు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించిన సర్పంచ్ పెద్ది

ప్రజాపక్షం/దేవరుప్పుల: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండల కేంద్రంలోని బస్టాండ్ కాలనీలో దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తిగౌడ్ సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించగా ముగ్గుల పోటీలకు మహిళలు, యువతులు, చిన్నారులు పాల్గొని ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నర్సయ్య, రమేష్, శ్రీనివాస్, గ్రామ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాపక్షం/పాలకుర్తి: ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేసే ఉద్యోగులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాని వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య, పాలకుర్తి తహశిల్దార్ సరస్వతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహశిల్దార్ కార్యాలయంలో రా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరైవ్, అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ జానకీరామ్‌రెడ్డి, ఎస్ఐ పవన్‌కుమార్, డీటీ చంద్రశేఖర్, దేవా, జీపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## గొల్ల, కురుమలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న బబ్బూరి

ప్రజాపక్షం/దేవరుప్పుల: మండలంలోని పెద్దమడూర్ గ్రామ గొల్ల కురుమలకు ఇటీవల బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్‌ను కలిసి డోలు, తాళాలు కావాలని కోరగా ఇస్తానని ఆయన హామీ ఇవ్వగా, శ్రీకాంత్‌గౌడ్ వారి కోరికను నెరవేరుస్తూ వుక్రవారం గొల్ల కురుమ ఒగ్గు కళాకారులకు డోల్లు తాళాల అందజేసి వారి హామీని నెరవేర్చడం జరిగింది. అనంతరం గొల్ల కురుమలు మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న శ్రీకాంత్‌గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గిరి, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాములు, నాయకులు కిషోర్, నపాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లికి పూజలు చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

ప్రజాపక్షం/పాలకుర్తి: మండలంలోని బమ్మెర గ్రామశివారులో ప్రతి ఏటా జరిగే ఆలేటి ఎల్లవ్వ జాతరలో శుక్రవారం మాజీ ంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేటి ఎల్లమ్మ తల్లి కోరిక కోర్కెలు తీర్చే మహత్తు గలిగిన తల్లి అని తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



**ప్రజాపక్షం/రాయపర్తి :** రాయపర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన ఐత దాసుబాబు కుమారుడు ఐత భగవాన్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా శుక్రవారం ఆయన చిత్రపటానికి యూకే ఫౌండేషన్ చైర్మన్ గారే వెంకటేష్ పూలమాల వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రూ.3వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో యూకే ఫౌండేషన్ సభ్యులు గారే సందీప్, ఐత సాయిలు, ఐత యాకయ్య, ఐత కుమార్, ఐత సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదనం ఉట్టిపడేలా సంక్రాంతి ముగ్గులు




**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సంక్రాంతి ముగ్గు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణను అందమైన రంగు రంగుల ముగ్గులతో సుందరంగా ఆలంకరించారు. ట్రాఫిక్ నిబంధనలు, చైనా మాంజా ప్రాణాలకు ముప్పు, మద్యం సేవించి వాహనాలు నడపరాదు, వంటి అంశాలను ప్రతి బింబించే చిత్రాలతో ప్రజలకు అవగాహన కలిగే విధంగా తెలుగుదనం ఉట్టిపడేలా జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుల్ వనజ ఈ ముగ్గును అందంగా అలంకరించింది. ఈ కార్యక్రమం ద్వారా సంప్రదాయ పండుగ ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడంతో పాటు సమాజంలో సంస్కృతి విలువలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు సంక్రాతి పండుగను సుఖసంతోషాలతో, ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని, పండుగ వేళ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ చైనా మాంజా వినియోగానికి దూరంగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేసారు.

## ఈసారైనా అవకాశం కల్పించండి సారూ..

**ప్రజాపక్షం/గజ్వేల్ :** గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని 14, 15, 16 వార్డులలోని ఏదేని ఒక స్థానం నుండి అవకాశం కల్పించాలని కోరుతూ గజ్వేల్‌కు చెందిన మైనార్టీ సోదరులు అజీజ్, సయీద్ శుక్రవారం మాజీ మంత్రి హరీష్ రావును కలసి విజ్ఞప్తి చేశారు. తాము బిఆర్ఎస్ పార్టీకి విధేయులుగా పనిచేస్తుండగా, ఈసారైనా అవకాశం ఇవ్వాలని కోరారు. మొదటగా ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించి సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపినట్లు వారు స్పష్టం చేశారు. అయితే మాజీ మంత్రి హరీష్ రావు తమకు సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారని అజీజ్, సయీద్ సోదరులు వివరించారు.

## మొంథా తుఫాన్ నష్టాలపై క్షేత్రస్థాయి పరిశీలన



**ప్రజాపక్షం/నెక్కొండ :** గత కొన్ని నెలల క్రితం వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో కురిసిన అతి భారీ వర్షాలు, మొంథా తుఫాన్ ప్రభావంతో చంద్రుగొండ, పనికర గ్రామాల రైతులు తీవ్రంగా నష్టపోయిన విషయం తెలిసిందే. వట్టె వాగు ఉధృతి కారణంగా రైతుల పంట పొలాలు పూర్తిగా ధ్వంసం కాగా, చంద్రుగొండకు వెళ్లే ప్రధాన రహదారి కూడా భారీగా దెబ్బతిన్నది. ఈ నేపథ్యంలో శుక్రవారం సెంట్రల్ టీంతో పాటు జిల్లా, మండల స్థాయి అధికారులు కలిపి మొత్తం 60 మంది వివిధ శాఖలకు చెందిన అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట పొలాలు, రహదారి తదితర నష్టాలను పరిశీలించారు. బాధిత రైతుల వివరాలు నమోదు చేసుకొని నివేదికను సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సిఇఒ రామ్ రెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా పశు సంర్ధకశాఖ అధికారి బాలకృష్ణ, నర్సంపేట ఎడిఎ కె .దామోదర్ రెడ్డి, తహసిల్దార్ వేముల రాజకుమార్, ఎంపిడిఒ యాసం లావణ్య, మండల వ్యవసాయాధికారి నాగరాజు, మండల పశు వైద్యాధికారిణి డాక్టర్ మమత, పలు శాఖల అధికారులు, చంద్రుగొండ సర్పంచ్ కవిత అశోక్, పనికర సర్పంచ్ లక్ష్మ ణ్, రైతులు, పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ నేతలు



**ప్రజాపక్షం/రాయపర్తి :** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కనుమ పండగ రోజు మండలంలోని పెరికేడు గ్రామంలో నిర్వహించుకునే శ్రీ అమృత లింగేశ్వర మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, వర్ధన్నపేట ఐఎంసి మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డిలు పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ తీగల సాయిలు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పెండ్లి మహేందర్ రెడ్డి, బాలునాయక్, తండా సర్పంచ్ భూక్య శ్రీదేవి సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు రెంటాల గోవర్ధన్ రెడ్డి, మందాటి సుదర్శన్ రెడ్డి, వర్ధన్నపేట ఎఎంసి డైరెక్టర్ పుల్లూరి దామోదర్, మండల మహిళా అధ్యక్షురాలు ఊగ మునిత, ఉప సర్పంచ్ దూరిశెట్టి రమేష్, సుతారి యాదగిరి, తీగల సాయిలు, ఇల్లందుల భగవాన్, ఐరెడ్డి ఎల్లారెడ్డి, కిషన్ నాయక్, గోపాల్ నాయక్, సేనాధిపతి, రహీమ్ పాల్గొన్నారు.

## జర్నలిస్టులను అరెస్టు చేయడం అమానుషం

### బికెఎంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు



**ప్రజాపక్షం / వరంగల్ :** ఎన్‌టివి ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేష్‌తో పాటు రిపోర్టర్లను పోలీసుల అక్రమంగా అరెస్టి చేసి నిర్బంధించడాన్ని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియాన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు తీవ్రంగా ఖండించారు . ఎన్‌టివి ఛానల్‌లో వివాదాస్పదమైన కథనాన్ని ప్రసారం చేసిన విషయాన్ని పురస్కరించుకొని కుటుంబంతో సహా విహారయాత్రకు వెళ్లుతున్న దొంతు రమేష్‌ను శంషాబాద్ విమానాశ్రమంలో పరిపూర్ణాచారి, సుధీర్‌లను వారి ఇండ్లలో అర్ధరాత్రి క్రిమినల్ నేరస్తుల్లాగా అరెస్టు చేయడం సరైం ది కాదన్నారు. పోలీసులు ఎలాంటి నోటిసులు ఇవ్వకుం డా ఇండ్లపై దాడు లు చేసి అరెస్టు చేయ డం ప్రజాస్వామ్యానికి గోడ్డ లి పెట్టులాంటిదని చెప్పారు . ఇలాం టి అమాననీయ దుశ్చర్యలను ప్రజా సంఘాలతో పాటు ప్రజాస్వామ్యవాదులంతా తీవ్రంగా ఖండించాలన్నారు

## మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తేనే సమాజం అభివృద్ధి




**ప్రజాపక్షం / నర్సంపేట :** మహిళలు అన్ని రంగాల్లో చురుకుగా పాల్గొని రాణిస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుందని నర్సంపేట షిటిం ఎస్ఐ స్వాతి అన్నారు. నూతన మున్సిపాలిటి విలీన గ్రామంలోని మహేశ్వరం గ్రామంలో అరుణోదయ యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో 2010–2011 పదవ తరగతి మిత్రులు తమ చిన్ననాటి మిత్రుడు శశిప్రీతం జ్ఞాపకార్థం ముగ్గుల పోటీలు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట షిటిం ఎస్ఐ స్వాతి పాల్గొని మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండి ఏ సమస్య వచ్చినా ధీటుగా ఎదుర్కొని పోరాడే తత్వం అలవాటు చేసుకోవాలని చెప్పారు. మహిళలు షిటిం గురించి అవగాహన చేసుకొని తమకు ఎదురైన సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో విజేతలైన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు మోర్తాల గోపాల్‌రావు, శశిప్రీతం కుటుంబసభ్యులు కొయ్యడ విజయ, జనప్రియ, సంతోష్, ఉపాధ్యాయులు పెండ్యాల పురుషోత్తం, ఆకారపు కృష్ణమూరి, జినుకల నర్సింహారాములు, పోరెడ్డి నర్సిరెడ్డి, మాడుగుల రాజిరెడి, బాబు, పురపాలక సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తాం



**ప్రజాపక్షం/రేగోడ్ :** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం రేగోడ్ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు వాహనాదారులతో హెల్మెట్ లేకుండా వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయించారు మద్యం తాగి హెల్మెట్ లేకుండా ట్రిబుల్ రైడ్ చేస్తే బండి కంట్రోల్ కాక ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్ఐ పోచయ్య అన్నారు . కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, 108 సిబ్బంది మహేష్ పాల్గొన్నారు.

## రెండు ఇళ్లల్లో చోరీ



**ప్రజాపక్షం/నెక్కొండ :** నెక్కొండ మండలంలోని అప్పలరావు పేట గ్రామంలో శుక్రవారం రాత్రి దొంగతనం జరిగింది. గ్రామానికి చెందిన యాసం పెద్ద కుమారస్వామి, ఆయన కుమారుడు సంజీవరావు ఇళ్లలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడినట్లు సమాచారం. సంఘటన సమాచారం అందుకున్న వెంటనే నెక్కొండ సిఐ సన్నాయిల శ్రీనివాస్, ఎస్ఐ మహేందర్ పోలీస్ జాగిలాలతో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ దొంగతనంలో సుమారు ఏడు తులాల బంగారం, ఒక మొబైల్ ఫోన్‌తో పాటు ఇతర విలువైన వస్తువులు పోయినట్లు సమాచారం. మేడారం జాతరకు వెళ్లిన కుటుంబ సభ్యులు తిరిగి వచ్చిన తర్వాతే ఈ దొంగతనం విషయం వెలుగులోకి వచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి చెందిన తెలిసిన వ్యక్తులే ఈ దుశ్చర్యకు పాల్పడి ఉండవచ్చని స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## సర్పంచ్‌ను సన్మానించిన శాలివాహన సంఘం సభ్యులు



**ప్రజాపక్షం/రాయపర్తి :** మండలంలోని కొండూరు గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన రాయిని యాకన్న శుక్రవారం శాలివాహన సంఘం అధ్యక్షుడు కల్పగిరి జనార్థన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలివాహన కులస్తులకు ఇందిరమ్మ ఇండ్లు, శాలివాహనులకు కుండలకు అవసరమైన మట్టి కోసం దేవునికుంట, చిన్న ఫంక్షన్‌హాల్ కావాలని కోరగా సర్పంచ్ యాకన్న సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం నాయకులు కల్పగిరి చిన్న ఎల్లయ్య, జనరల్ సెక్రటరీ ఆకారపు సుధాకర్, ఏనుగుతల రాము, కోశాధికారి కల్పగిరి శ్రీను, సభ్యులు ఎల్లయ్య, సోమయ్య, ఉప్పలయ్య, వెంకటయ్య, సోమయ్య, సాంబయ్య, శోభ, అరుణలు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

### కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శరీర ధృఢత్వం ఉంటుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ అన్నారు. గురువారం రెడ్డిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో సర్పంచ్ పద్మావతి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో గుడ్డి మహేష్ గౌడ్ స్మారక గ్రామస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంజనేయులు గౌడ్ హాజరై మాట్లాడారు. క్రీడలు ఆడడం ద్వారా క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీయడమే కాకుండా స్నేహభావం పెంపొందుతుందన్నారు. ఈ క్రీడలను నిర్వహించినందుకు సర్పంచ్ పద్మావతి అశోక్ గౌడ్‌ను ఆయన అభినందించారు. అయితే ఈ క్రీడా పోటీల్లో పది జట్లు పాల్గొని తలపడగా ఇందులో ప్రథమ స్థానంలో అజీమ్ జట్టు, ద్వితీయ స్థానంలో తేజ జట్టు నిలవగా మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు రూ.5000, రెండవ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.2500 నగదు బహుమతిని ఆంజనేయులు గౌడ్ చేతుల మీదుగా గెలుపొందిన జట్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శివప్రసాద్ గౌడ్, నిరంజన్ గౌడ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ : కేడం లింగమూర్తి

**ప్రజాపక్షం/హుస్నాబాద్:**హుస్నాబాద్ మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే పట్టణ ప్రజలు అలోచించి అభివృద్ధి కోసం కాంగ్రేస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సారి మున్సిపాలిటిలో కాంగ్రేస్ జెండ ఎగురవేయాలని పార్టీ టికెట్ ఎవ్వరికి ఇచ్చిన గెలుపు కొసం ప్రతి కార్యకర్త గెలుపు కోసం కృషి చేయాలని జిల్లా గ్రంధాయల చైర్మెన్ కేడం లింగమూర్తి పిలుపు నిచ్చారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రేస్ పార్టీ నాయకులు తొలుత రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంకు పూల మాల వేసి అనంతరం బొమ్మ వెంకన్న విగ్రహనికి పూల మాల వేసి పట్టణంలోని పలువురి ఓటర్లును కాంగ్రేస్ పార్టీకి మీ ఓటు వేసి గెలిపించాలని కొరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజారాజేశ్వర పంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో చైర్మెన్ లింగమూర్తి, మార్కెట్ కమీటి



చైర్‌మెన్ తిరుపతిరెడ్డి, సహకారసంఘ చైర్మెన్ బొల్లిశెట్టి శివయ్య, మున్సిపల్ మాజీ ఫ్లోర్‌లిడర్ చిత్తారి పద్మరవిందర్ కలిసి తో మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గం గత 70 ఏళ్ల తరువాత హుస్నాబాద్‌కు మంత్రి పదవి రావటం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాం . రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున మన మున్సిపాలిటీ తో పాటు నియోజకవర్గం అభివృద్ధి చేయుటకు మన మంత్రి పొన్నప్రభాకర్‌గౌడు సహకారంతో ఇప్పటికే ఇంజనీరింగ్ కాలేజి, 250 పడకల అసుపత్రి, మెడికల్ కాజేజి ట్రైనిగ్ సెంటర్ , లాంటి అభివృద్ధి పనులు శరవేగంగా నడుస్తున్నయని తెలిపారు. మరో కొద్ది రోజుల్లో గౌరవెల్లి ప్రాజెక్టు ను పూర్తి చేసి మన హుస్నాబాద్‌కు నిరంతరం నీటిని అందేచే ందుకు మంత్రి కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు. హుస్నబాద్‌లో వ్యవసాయం, విద్య, వైద్య, పారిశ్రామిక కారిడార్, హైద్రాబాద్ తరహాలో పట్టణం చుట్టు రింగ్ రోడ్డు తీసుకురావడం హుస్నాబాద్‌ను చుట్టు అర్బన్ పార్కుల అభిచేయడం లాంటి ఎన్నో అభివృద్ధి పనులకు మన మంత్రిచే సహకారం అందుతుంద ని అన్నారు. మరో 5ఏళ్లలో హుస్నాబాద్ అన్ని రంగాల్లో అభివృది చెందుతుందని అన్నారు. అందుకే అధికారం ఉన్నప్పుడు కాంగ్రేస్ పార్టీ గెలిపించుకుంటే హుస్నాబాద్ అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ మాజీ ఇన్‌చార్జి సిద్దంరెడ్డి నారాయణ రెడ్డిని పరామర్శ

**ప్రజాపక్షం/సంగారెడ్డి:**జహిరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంచార్జీ సిద్దం రెడ్డి నారాయణ్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమాచారం తెలుసుకొని శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్వయంగా వెళ్లి పరామర్శించారు.ఈ సందర్బంగా వారి ఆరోగ్య పరిస్థితి పై డాక్టర్లను ,వారి కుమారుడు, జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఉజ్వల్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. నారాయణ రెడ్డి త్వరగా కోలుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆకాంక్షించారు.

## గ్రామాభివృద్ధితో పాటుగా క్రీడలనూ ప్రోత్సహిస్తా

### జాలపల్లి గ్రామ సర్పంచ్ కమలాకర్ యాదవ్



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట:** సమాజంతో స్నేహపూర్వక సంబంధాలను మెరుగు పరిచేది క్రీడా టౌర్నమెంట్‌లు అని, గ్రామాభివృద్ధితో పాటుగా జాలపల్లిలో క్రీడలను ప్రోత్సహిస్తానని గ్రామ సర్పంచ్ చెట్కూరి కమలాకర్ యాదవ్ అన్నారు. జాలపల్లి గ్రామ సర్పంచ్ చెట్కూరి కమలాకర్ యాదవ్ ఆద్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్, బ్యాట్మంటన్, తగ్ ఆఫ్ వార్, మరియు అండర్ 14 వారికి 100మీటర్ల పరుగు పందెం పోటీలు శుక్రవారంతో ముగించారు. ఈ సందర్బంగా ఉమ్మడి మద్దూరు మండల మాజీ జడ్పిటీసి గిరి కొండల్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ చెట్కూరి కమలాకర్ యాదవ్‌లు మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో క్రీడలలో జాలపల్లికి ప్రత్యేక స్థానం ఉందని, నాటి వైభవాన్ని నేటి యూవత కొనసాగించాలని తమవంతుగా వనరులకు సహకారాన్ని అందిస్తామని అన్నారు. రానున్న కాలంలో ప్రతియోట క్రీడలను నిర్వహిస్తామని తెలిపారు. ఇలాంటివి మరి కొన్ని నిర్వహించడానికి మరి కొందరు ముందుకురావాలని క్రీడా స్ఫూర్తిని నింపాలనా అన్నారు. ఈ పోటీలలో క్రికెట్‌లో జాలపల్లి స్టైకర్స్ మొదటి బహుమతి 10వేల రూపాయలు మరియు సీల్డ్, రన్నరఫ్ యువత టీం 5వేల రూపాయలు మరియు సీల్డ్, బ్యాట్మంటన్ (షెటిల్)లో డబుల్స్‌లో సింగిల్స్, తగ్ ఆఫ్ వార్, మరియు అండర్ 14 వారికి 100మీటర్ల పరుగు పందెం పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు నగదుతో పాటుగా సీల్డ్‌లు గ్రామస్తులతో కలసి సర్పంచ్ అందజేశారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పర్శరాములు, మాజీ సర్పంచ్‌లు గిరి కరుణ, తిరుపతి యాదవ్, బూర గంగాధర్, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ సీనియర్ క్రీడాకారులు పాల్గోన్నారు.

## 18నుండి ఉర్స్ ఎ షరీఫ్ ఆరాధన ఉత్సవాలు ప్రారంభం



**ప్రజాపక్షం/సిద్దిపేట :** ఈనెల 18 నుండి ఉర్స్ ఏ షరీఫ్ ఆరాధన ఉత్సవాలు మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆశ్రమ పీఠాధిపతి హజ్రత్ ఖ్వాజ మహమ్మద్ హకీం షరీఫ్ చిస్తి, సాబేరి ఫాజిలి నాయుబి మిర్జాయి ఖలందరీలు తెలిపారు. శుక్రవారం ఉర్స్ షరీఫ్ ఆరాధన ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ 18న గంధరాధన, రెండవ రోజు దీపారాధన. మూడవ రోజు సమాప్తారాధన జరుగుతుందని తెలిపారు. ఈ ఉత్సవాల్లో సిద్దిపేట జిల్లాతో పాటు మెదక్, సంగారెడ్డి జిల్లాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు పాల్గొంటారన్నారు. ఈఉత్సవాలకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండ అన్ని ఏర్పాట్లు చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో జానషిన్ ఇలియాన్ బాబా, దిలావర్ చిస్తి, సభ్యులు ఖ్వాజ పైజోద్దీన్ చిస్తి, ఆఫ్జలోద్దీన్ చిస్తి. కబీర్ పాషా దీప్తి. శ్రీహరి చిస్తి, నాయబ్‌రెడ్డి చిస్తి,ప్రభుదాస్ చిస్తి, కిమిదిలావర్ షరీఫ్ చిస్తి, అఫ్జలుద్దీన్ చిస్తి తదితరులు పాల్గొన్నారు.

## పేదంటి వధువుకు ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:** సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలం బంజేరుపల్లి గ్రామానికి చెందిన పేదింటి వధువు మహమ్మద్ కైరునిస వివాహానికి ప్రముఖ వ్యాపారి వంగ రాజేశ్వర్‌రెడ్డి 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు అవసరమైన సందర్బంలో అండగా నిలవడమే తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, మహమ్మద్ షాబోద్దీన్, ఆకుల రమేష్, ఆలీబాబా, మహేష్‌రెడ్డి, శ్రీకాంత్, నవీన్, సాజిద్ తదితరులు పాల్గోన్నారు.

## మోడల్ స్కూల్ నోటిఫికేషన్ విడుదల

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** జగదేవ్‌పూర్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో అడ్మిషన్ల కోసం నోటిఫికేషన్ విడుదలలైనట్లు ప్రిన్సిపాల్ కాట స్లీవరాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆరవ తరగతి 100 సీట్లు, ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు మిగిలిన సీట్లకు జనవరి 28 నుండి ఫిబ్రవరి 28 వరకు ఆర్హత గల విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మండలంలోని అర్హత కలిగిన విద్యార్థులందరు ధరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

## వార్డు ప్రజలకై రూ.7.50 లక్షల సొంత నిధులతో బోర్లు

### మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు



ప్రజాపక్షం/ సదాశివపేట :సదాశివపేట లోని వార్డు నెంబర్ 2 శివపుర కాలనీలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు తన సొంత నిదులతో ఐదు బోర్లు వేయించారు. ఈ సందర్బంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు మాట్లాడుతూ శివపూరు కాలనీలోని ప్రజలు నీటి సమస్యను ఎదుర్కొవడం జరుగుతుందని ,వేసవి కాలంలో నీటి ఎద్దడి చాలా తీవ్రంగా ఉంటుందని ,వార్డులోని ప్రజల నీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని తన సొంత డబ్బులతో 5 బోర్లు 7లక్షల 50వేల రూపాయాలతో వేయిస్తున్నానని ఇక నుండి శివపూర్ కాలనీ ప్రజలు నీటి కోసం ఏలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ముఖ్యంగ తన వార్డులోని సోదరీమణుల నీటి కష్టాలను తొలగించడానికి బోర్లు వేయించడం జరుగుతుందన్నా. వార్డులోని ప్రజలు మాట్లాడుతూ ఏన్నో సంవత్సరాలుగా నీటి సమస్యను ఎదుర్కొంటున్నామని మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు తన సొంత డబ్బులతో బోర్లు వేయించడం చాల సంతోషకరమన్నారు. ఇక నుండి మాకు నీటి సమస్య తొలగి పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో మనీ లాజర్ రాహుల్ ,అశోక్ ,మాణయ్య, షెక్ పాషా, యాదగిరి,, తీయర్, జీవన్, నరసింహ ,జగతి, రాము,కృష్ణ, సంపత్, శేఖర్, సామెల్, చంద్రయ్య, యాదయ్య, అనిల్ గౌడ్, రాజు ,వరుణ్, లక్ష్మయ్య మల్లేశం గౌడ్ ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సిబ్బందికి రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండలం కేంద్రంగా శుక్రవారం రోజున నిజాంపేట మండల రెవిన్యూ మరియు మండల పరిషత్తు కార్యాలయ ప్రభుత్వ ఉద్యోగులకు నిజాంపేట స్థానిక యస్ఐ రాజేష్ ఆధ్వర్యంలో నిజాంపేట మండల కార్యాలయం లో రోడ్డు భద్రత మాసోత్సవ సందర్బంగా అవగాహనా సదస్సు ఏర్పాటు చేసి రోడ్డు భద్రత పై అవగాహనా కల్పించి ప్రతిజ్ఞ చేయించటం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ఎంపీడీవో అధికారులు గ్రామ పారిశుద్ధ కార్మికులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/రామాయంపేట:**మండలంలోని జాన్సిలింగాపూర్‌కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కల్వల లింగవ్వ మృతి చెందడంతో మృతురాలి కుటుంబానికి బిఆర్ఎస్ నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారని పార్టీ నాయకులు బానప్పగారి నర్సారెడ్డి తెలిపారు. ఆర్థిక సహాయం అందించిన తిరుపతిరెడ్డికి బాదిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది. ఈకార్యక్రమంలో రైతుబందు మండల మాజీ అద్యక్షులు నర్సారెడ్డి, ఉపసర్పంచు మహేష్, దిడ్డి రాజు, వార్డు సభ్యులు శాలిపేట సిద్దరాములు, కల్వల నర్సింలు, కుమ్మరి సంతోష్, నల్ల యాదగిరితో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## క్రీడల ద్వారా ఆరోగ్యం మానసిక ఉల్లాసం



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**అల్లాదుర్గ్ మండల పరిధిలోని గడి పెద్దాపూర్ గ్రామములో శోభ రుక్మారెడ్డి జ్ఞపకార్థం మాజీ ఎంపిటిసి విట్టల్ రెడ్డి ఆధ్వర్యంలో విలేజ్ వాలీబాల్ టోర్నమెంట్ గురువారం ఏర్పాటు చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి ఎస్ఐ శంకర్ కలిసి టాస్ వేసి తొలి ఆటను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులకు క్రీడల ద్వారా ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం శారీరకదృఢత్వని క్రమశిక్షణనీ పెంచుతాయని పేర్కొన్నారు. గెలుపు ఓటముల కంటే క్రీడ స్ఫూర్తితో ఆడటం ముఖ్యమని యువతకు సూచించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ విఠల్ రెడ్డి, అభిలాష్ రెడ్డి, రోషన్, జైపాల్, జోగినాథ్, క్రీడాకారులు నాయకులు తదితరులు పాలుగోన్నారు. అనంతరం అదే రోజు కాగితంపల్లి సర్పంచ్ వంకిడి రేణుక సిద్దు ఆధ్వర్యంలో వన్డే క్రికెట్ మ్యాచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వంకిడి సిద్దు బాలరాజ్ సంగమేశ్వర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కోర్కెలు తీర్చే... గొప్ప శక్తి కేంద్ర శ్రీ విద్యాధరి

**ప్రజాపక్షం/గజ్వేల్:**భక్తుల ఇలవేల్పుగా, కోరిన కోర్కెలు తీర్చే దైవంగా శక్తివంతమైన ఆలయాలు దేశంలో కొలువుదీరగా, వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రం అదే కోవకు చెందుతుందని భారత ప్రభుత్వ అదనపు సంచాలకులు డాక్టర్ సంతోష్ కుమార్ పాండే స్పష్టం చేశారు. సంక్రాంతి పర్వదినాన వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు ఆయనను శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు, అమ్మవారి జ్ఞాపక అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో పురాతన, పుణ్య క్షేత్రాలకు కొదవలేదని, అయితే ఆధ్యాత్మిక శక్తి, చారిత్రక నేపథ్యం, ప్రాముఖ్యత, సంస్కృతుల సమ్మేళనమే దేశానికి శ్రీరామరక్ష అని అన్నారు. పవిత్ర స్థలంగా పేరొందిన ఈ పుణ్యక్షేత్రం భక్తుల పాలిట కొంగుబంగారంగా, దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ అభివృద్ధికి సంబంధించిన అంశాలు మేనేజర్ రఘు పవన్ ఆయనకు వివరించగా, సంతృప్తి వ్యక్తం చేస్తూ ఆలయ చైర్మన్ బ్రహ్మశ్రీ చంద్రశేఖర శర్మ సిద్ధాంతికి ధన్యవాదాలు తెలిపారు.

# 6 గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం



**ప్రజాపక్షం/నర్సాపూర్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీ హామీల అమలులో పూర్తిగా విఫలమైందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలో పలు వార్డులు, పలు దుకాణాలు తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికల గ్యారంటీ కార్డు ప్రకారం ఇవ్వవలసిన కాంగ్రెస్ బాకీ కార్డు కరపత్రాలను ప్రత్యేకంగా ముద్రించి ప్రజలకు పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 25 నెలలు గడుస్తున్నా ప్రధాన హామీలైన రైతు భరోసా, నిరుద్యోగ భృతి, మహిళలకు నెలకు 2500 వంటి పథకాలు పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని మండిపడ్డారు. ఒక్కో లబ్ధిదారునికి ప్రభుత్వం ఎంత బాకీ పడిందో లెక్కలతో సహా కరపత్రంలో ముద్రించి ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. రైతులకు రుణమాఫీ సక్రమంగా జరగలేదని, యువతకు నిరుద్యోగ భృతి ఊసేలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్ల కోసం వస్తే ఈ బాకీ కార్డు చూపించి నిలదీయాలని ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, బిఆర్ఎస్ నాయకులు సింగయ్యపల్లి గోపి, సత్యం గౌడ్, చంద్రశేఖర్, పంబల భిక్షపతి, ఆనంద్ కుమార్, షేక్ హుస్సేన్, తొంట వినయ్ కుమార్, రింగుల ప్రసాద్, ఆంజనేయులు గౌడ్, రాకేష్ గౌడ్, కొండి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించండి



**ప్రజాపక్షం/రామాయంపేట:** రామాయంపేట పట్టణ అభివృద్ధి కేవలం బీజేపితోనే సాధ్యమని జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేశంగౌడ్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల కార్యకర్తల సన్నాహక సమావేశానికి శుక్రవారం హాజరైన ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో ఇక్కడ అధికారంలో ఉన్న బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రామాయంపేట వెనుకబాటుకు కారణం అన్నారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగిరాములు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రామాయంపేట మెయిన్‌రోడ్డు విస్తరణ పనులు చేపట్టకుండా కాలంవెళ్లదీస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ నామమాత్రంగా ప్రకటించిందని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో రెవెన్యూ డివిజన్‌తో పాటు బస్‌డిపో నిర్మాణం అంతర్గత మురికికాల్వలు, రోడ్లు మరమ్మత్తులు చేస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. రామాయంపేట మున్సిపాలిటీలో అవినీతి జరిగిందంటున్న బిఆర్ఎస్ అవినీతిని ఖండిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. తాము మున్సిపల్ కమీషనర్‌పై ఎంపీ రఘునందన్‌రావుతో పాటు రాష్ట్ర మున్సిపల్ మంత్రికి ఫిర్యాదు చేస్తామన్నారు. రాబోయే రామాయంపేట మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈసమావేశంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు వెల్పుల సిద్ధరాములు, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు శీలం అవినాష్‌రెడ్డి, సర్పంచులు బిక్కయ్యగారి యాదగిరి, నవీన్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్, ప్రవీణ్, చింతల శేఖర్, కటికె కార్తిక్, పోచమ్మల శివతో పాటు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంక్రాతి వేడుకలు

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని గాలి పటాలు ఎగురవేసి సందడి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతప్రభాకర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మన సంప్రదాయలు ,సంస్కృతిని గుర్తు చేసే పండుగ అని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు ,స్నేహితులు ప్రజలందరూ కలిసి ఆనందంగా జరుపుకునే ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సుఖశాంతులు నిలపాలని ఆకాంక్షించారు. పండుగలను రాజకీయం చేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ విజేందర్‌రెడ్డి పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు కార్యదర్శి నర్సింలు ,మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి ,మధుసూదన్‌రెడ్డి ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు ,మాజీ ప్రజా ప్రతినిధులు , కార్యకర్తలు ,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేతో కలిసి



సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మల్లికార్జున్‌రెడ్డి

**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** మహిళలు అట పాటలతో రాజకీయం తో పాటు అన్ని రంగాల్లో రాణించాలని అప్పుడే సరైన గుర్తింపు వస్తుందని బిఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి బలిని మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలో రెడ్డి కాలని లో ఎస్ అర్ ట్రావెల్ వారి సౌజన్యంతో ఏర్పటు చేసిన ముగ్గుల పోటిలో గెలుపొందిన వారికి బహుమతుల పంపిని చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ నేడు స్వార్థ రాజకీయల కోసం పని చేస్తున్న వారి కోసం కాకుండ మీ మధ్య నేను ఉన్న అనే సంకల్పంతో తన స్వంత ఖర్చులతో మహిళలను ప్రోత్సహించి వారికి ముగ్గుల పోటీలు నిర్వహించి వారికి మహుమతులు ఇచ్చి వారిని చైతన్య పరచడం అభినందనీయమని అన్నారు. నేటి మహిళలు అట, పాట ఉద్యోగాలతోపాటు రాజకీయ రంగంలో ఎదగవలసిన అవసరం ఎంతో ఉందని అన్నారు. నేడు టెక్నలజి ఎంతో అభివృద్ధి చెందింది దని ప్రతి మహిళ కుటుంబమే కాకుండ తన ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుని ముందుకు రావాలని నేడు త్వరలో పట్టణంలోని జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటి చేసి గెలుపొంది మీ వార్డు అనేక సమస్యలు తీర్చుకునే అవకాశం దొరుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ అర్ ట్రావెల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షురాలు హేమలత, వార్డు మహిళలు పాల్గొన్నారు.

# యువకులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** యువకులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సిటిజన్ క్లబ్ అధ్యక్షులు ఎల్లురాంరెడ్డి, సర్పంచ్ రజిత పిలుపునిచ్చారు. మండలంలోని తిగుల్ గ్రామంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా సిటిజన్ క్లబ్, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామస్థాయి వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు శుక్రవారం బహుమతులు అందజేశారు.

# ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించండి

**ప్రజాపక్షం/రామాయంపేట:** రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని రామాయంపేట ఎస్ఐ బాల్‌రాజ్ సూచించారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్, ఎంపీడీవో కార్యాలయంతో పాటు పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో షాజిలోద్దీన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

**ప్రజాపక్షం/సంగారెడి:** జర్నలిస్టులను అక్రమంగాఅరెస్టు చేయడం ప్రజాస్వామ్యంపై దాడి చేయడమే అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ తీవ్రంగా ఖండించారు.రేవంత్‌రెడ్డి సర్కార్ పాలనలో మీడియా గొంతు నొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన మండిపడ్డారు. ప్రజల సమస్యలను ప్రశ్నించే జర్నలిస్టులపై కేసులు పెట్టి అరెస్టులు చేయడం దుర్మార్గమైన పాలనకు నిదర్శనమన్నారు.ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియా ను భయపెట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. జర్నలిస్టులపై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తివేయాలని ,అక్రమంగా అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం పోరాటాలు తప్పవని ఎమ్మెల్యే చింతాప్రభాకర్ హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** కాంగ్రెస్ పార్టీతోనే పేద కుటుంబాలకు న్యాయం జరుగుతుందని డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ అన్నారు. శుక్రవారం చిన్నకోడూర్ మండల కేంద్రానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాసం నాగరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని,అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ నాయకత్వంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. జంగాపల్లిమల్లేశం,భూమయ్య, రాజయ్య, దుర్గయ్య తదితరులు కాంగ్రెస్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతుల ప్రదానం



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** మండల పరిధిలోని షౌకత్ పల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు మదావత్ రాజు, పరిశరాములు ఆధ్వర్యంలో నిర్వహించిన టోర్నమెంట్లో గెలుపొందిన వారికి రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి కంటరెడ్డి తిరుపతిరెడ్డి మెమెంటోలను శుక్రవారం అందజేయడం జరిగింది. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ ఆటలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. సందర్భంగా అంటా రెడ్డి మాట్లాడుతూ, ఆటలు ఆడడం వలన శరీరం దృఢంగా ఉంటుందని ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఆటలలో గెలుపు ఓటమి సహజమని వాటిని పట్టించుకోకూడదు అన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట సర్పంచ్ అందే కొండల్ రెడ్డి, షౌకత్ పల్లి ఉపసర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు సూర రాములు, గోపరి నరసింహులు, దుర్గ, కనకరాజు, యువజన సంఘం నాయకులు మహిపాల్, రమేష్, భాస్కర్, విట్టల్, మల్లేశం, శ్రీనివాస్, రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య విగ్రహం ఏర్పాటుకు సన్నాహం...



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** ఎరుకల కులస్తుల స్ఫూర్తి ప్రధాత ఏకలవ్యుని విగ్రహం ఏర్పాటుకు సిద్దిపేట పట్టణానికి చెందిన ఎరుకల కుల సంఘం నాయకులు ముందుకు వచ్చారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ పశువుల ఆసుపత్రి సమీపంలోని చౌరస్తాలో ఏకలవ్య విగ్రహ ఏర్పాటుకు అనుకూలమైన స్థలంలో ఏకలవ్యుని చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ఐక్యతతో ముందుకు రావాలని,పట్టణ ప్రజాప్రతినిధులు,నాయకులు విగ్రహ ఏర్పాటు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రాజేశ్‌ఖన్నా,ఉపాధ్యక్షుడు నర్సింలు,ప్రధాన కార్యదర్శి నాగరాజు, సీనియర్ నాయకులు పోచయ్య,దుర్గయ్య,సంతోష్,శ్రావణ్, రాజేందర్, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కెమ్మసారం శ్రీనివాస్,నాయకులు అరుణ,సౌందర్య,వెంకట్,విజయ్,పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి క్రీడలు దోహదం చేస్తాయి



**ప్రజాపక్షం/రామాయంపేట:** ఆరోగ్యానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచు బందారి మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అక్కన్నపేట గ్రామంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న అక్కన్నపేట ప్రీమియం లీగ్ క్రికెట్ పోటీల్లో చివరి రోజు విన్నర్ జట్టు కిసాన్ వారియర్‌కు మహేందర్‌రెడ్డి బహుమతులు అందజేశారు. ప్రైజ్ మనీ తాటిపల్లి రాంకీ అందజేయగా, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా కుమార్‌సాగర్ ఎంపికయ్యారు. కిసాన్ వారియర్, భీమ్ పవార్, శ్రీకాంత్ సూపర్ కింగ్స్, చింటూబా యూత్, భీమ్ పావర్స్ టీంలు పాల్గొన్నాయి.

# తేనెటీగలను తోటలలో పెంచడంతో ఫలదీకరణ, అధిక ఆదాయం

## జగిత్యాల జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మరియు మల్యాల మండలలో జగిత్యాల జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ మామిడి తోటలను శుక్రవారం సందర్శించారు.

అధిక పూత వచ్చిన తోటలలో ఎలాంటి చర్యలు చేపట్టకుండా ఉండడం ఉత్తమం జిల్లా ఉద్యాన అధికారి : జగిత్యాల జిల్లాలో దాదాపు 90 శాతం తోటలలో పూత రావడం జరిగింది అని తెలిపారు. చలి తీవ్రత కొంత తగ్గడం వలన పూత మొత్తం విచ్చుకుని తెల్ల పూత దశకు చేరుకుందని జిల్లా ఉద్యాన అధికారి తెలిపారు. చాలా మంది రైతులు పూత రావడం జరిగింది అని తెలుపుతూ పలధికరణ చెందడం లేదని దిగులు చెందుతున్నారు. కాబట్టి రైతులు ఓపికతో ఎదురు చూడకుండా తోటలలో తేనెటీగల పెంపకం చేపట్టడం ద్వారా అధిక మొత్తంలో పలధికరణ పొందవచ్చు జిల్లా ఉద్యాన అధికారి శ్యామ్ ప్రసాద్ తెలిపారు. రైతులు ఇది వరకే తేనె మంచు పురుగు నివారణ కొరకు సస్యరక్షణ చర్యలు చేపట్టడం జరిగింది. కావున గతంతో పోలిస్తే ఈ సంవత్సరం తేనె మంచు పురుగు ఉధృతి తక్కువగా ఉందని ఈ సమయంలో ఎలాంటి పురుగుల మందులు స్ప్రే చేయకూడదని తెలుపుతూ స్ప్రే చేసినచో పూత రాలిపోయే అవకాశం ఉందని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తెలిపారు. పూత తక్కువ వచ్చిన తోటలలో పలదీకరణ కొరకు స్ప్రే చేయాలనుకుంటే పొటాషియం నైట్రేట్ & బోరాన్ కలిపి తక్కువ ప్రెషర్ తో లేదా పొగ రూపంలో స్ప్రే చేసుకోవాలి అని జగిత్యాల జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. వీలు అయినంత వరకు అధిక పూత వచ్చిన తోటలలో ఎలాంటి చర్యలు చేపట్టకుండా ఉండడం ఉత్తమం అని జిల్లా ఉద్యాన అధికారి తెలిపారు.

**తేనెటీగలను తోటలలో పెంచడంతో ఫలదీకరణ, అధిక ఆదాయం లభిస్తుంది :** అదేవిధంగా ఉద్యాన శాఖ ద్వారా తేనెటీగల పెంపకం కొరకు రాయితీ సదుపాయం కల్పిస్తున్నామని జిల్లా ఉద్యాన అధికారి శ్యామ్ ప్రసాద్ అన్నారు. తేనెటీగలు తోటలలో పెంచుకోవడం వలన అధిక మొత్తంలో పలదీకరణ చెందడంతో పాటు రైతులకు తేనె ద్వారా అధిక ఆదాయం వస్తుందని తెలిపారు. వీటికి గాను తేనెటీగలు సరఫరా చేసే కంపెనీలు, తేనె కొనుగోలు చేసే కంపెనీలు అందుబాటులో ఉన్నాయి అని జిల్లా ఉద్యాన అధికారి తెలిపారు. ఈ పథకంలో ఒక్కో రైతుకు గరిష్టంగా 50 పెట్టెలు మరియు తేనేటిగలపై 1,20,000/ వరకు రాయితీ సదుపాయం కల్పిస్తున్నామని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తెలిపారు. దీనితో పాటు మామిడి కాయలపై తేనె మంచు పురుగు, దోమ, తామర పురుగులు, సొనకారుట, మసి మరియు మంగు తెగులు నివారణకు 50% రాయితీ పై ఫ్రూట్ కవర్లు సరఫరా చేస్తున్నామని జిల్లా ఉద్యాన అధికారి తెలిపారు. ఒక్కో ఫ్రూట్ కవర్ ధర 2/ ఉంటుందని రైతులు కావలసినన్ని కవర్లు కొనుగోలు చేసుకొని దరఖాస్తుతో పాటు బిల్ సమర్పించినచో ఒక్కో ఫ్రూట్ కవర్ కు గాను రూ 1/ చొప్పున రైతు ఖాతాలో జమచేయబడునని అధికారి శ్యామ్ ప్రసాద్ తెలిపారు. జగిత్యాల జిల్లాలోని రైతులు అందరూ ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని అధిక మరియు నాణ్యమైన దిగుబడి పొందవచ్చు అని జగిత్యాల జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఈ.ఓ అనిల్ కుమార్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.




## సీఎం కప్ టార్చ్ ర్యాలీ

### జెండా ఊపి ప్రారంభించిన తహసీల్దార్

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:**జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో శుక్రవారం సీఎం కప్ టార్చ్ ర్యాలీని తహసిల్దార్ బి.ఎస్.ఎస్. వరప్రసాద్, మండల విద్యాధికారి బండారి మధు తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలోని యువత ఈ సీఎం కప్ లో పాల్గొని ఆటల్లో రాణించాలని సూచించారు. సీఎం కప్ గ్రామస్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో ఉంటుందని తెలిపారు. ఈ సీఎం కప్ లో పాల్గొనేవారు ముందుగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎం ఈ ఓ తెలిపారు.ఈ ర్యాలీలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రాజన్న ,సిఆర్పిలు రవీందర్,రాజేందర్, ఎమ్మార్సీ సిబ్బంది, వివిధ పాఠశాలలోని వ్యాయా మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గీత పని వారల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

పంజాల శ్రీనివాస్



**ప్రజాపక్షం/కరీంనగర్:**తెలంగాణ రాష్ట్ర గీతాపని వారాల సంఘం క్యాలెండర్ ను కరీంనగర్ లోని బద్ధ ఎల్లారెడ్డి భవన్లో శుక్రవారం సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పంజాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గీత పని వారల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం సంతోషదాయకమని ఇది గీత కార్మికులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. దున్నేవాడికి భూమి అనే నినాదానికి ఎంత ప్రాధాన్యత ఉన్నదో స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బొమ్మగాని ధర్మభిక్షం నినదించిన ‹గీసేవాడిదే చెట్టు అనే నినాదానికి అంతే ప్రాధాన్యత ఉన్నదని, ఇప్పటికీ ప్రజల మనసులో ఉండిపోయిందని గుర్తు చేశారు. బొమ్మగాని ధర్మభిక్షం తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా గీత పనివారల సంఘాన్ని విస్తరించారని, అనేక ఉద్యమాలను చేపట్టారని తద్వారా అనేక హక్కులను సాధించారని గుర్తు చేశారు. నీరా శీతలపానీ యంగా మారాలన్న బొమ్మగాని ధర్మభిక్షం కోరిక అమలులోనికి వచ్చినప్పటికీ, మరింత క్షేత్రస్థాయిలోకి వెళ్లాల్సి ఉందన్నారు. ఈ సంఘం సహకార సంఘాల ఏర్పాటును, ఎక్స్ గ్రేషియాను చెల్లించడాన్ని సాధించిందన్నారు. ధర్మభిక్షం ఆశయాల అమలుకు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. దీంతోపాటు గీత పరివారల సంఘం రానున్న కాలంలో పేద వర్గాల కుటుంబాలను ఆదుకోవడానికి సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలపట్ల రాజు గౌడ్, కార్యవర్గ సభ్యులు పైడిపల్లి రాజు గౌడ్, బుర్ర చంద్రశేఖర్ గౌడ్, బిసినేత కటికరెడ్డి బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ నాయకుల భారీగా చేరికలు

**ప్రజాపక్షం/కొత్తపల్లి:**కార్పోరేషన్ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపిని ప్రజలంతా బొందపెట్టుడు ఖాయమని తేలిపోయిందని, ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్‌రావు పేర్కొన్నారు. అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ ముఖ్యమంత్రి శక్తిని పెంచుదామని పిలుపనిచ్చారు. శుక్రవారం కొత్తపల్లి వెలిచాల ప్రజాకార్యాలయంలో వెలిచాల రాజేందర్‌రావు సమక్షంలో రేకుర్తి నుంచి బిఆర్ఎస్ నాయకుడు నందెల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో 200 మంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరినీ పార్టీలోకి ఆహ్వానించి రాజేందర్‌రావు కండువాలు కప్పారు. ఈ సంధర్భంగా వెలిచాల మాట్లాడుతూ రేకుర్తి డివిజన్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో ఐదారు డివిజన్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమైందని తెలిపారు. నందెల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి రావడం అభినందనీయమని చెప్పారు. కలిసికట్టుగా అందరూ కాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డ శక్తిని పెంచుతామని పేర్కొన్నారు. దీంతోపాటు కరీంనగర్ కావాల్సిన ఫండ్స్ సౌకర్యాలు తెచ్చుకుందామని తెలిపారు. సీఎం ప్రత్యేకంగా కలిసి మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. నందెల్లి ప్రకాష్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జగపతిరావు తనయుడు వెలిచాల రాజేందర్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ బలోపేతం అవుతుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో రాజేందర్ రావు నేతృత్వంలో కాంగ్రెస్ నగరపాలకసంస్థపై జెండా ఎగురవేయడం ఖాయమని ధీమావ్యక్తం చేశారు.

## ఎర్దండి గ్రామంలో అరైవ్,అలైవ్ సేఫ్టీ ప్రచార కార్యక్రమం




**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:**జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామంలో శుక్రవారం అరైవ్,అలైవ్ రోడ్డు సేఫ్టీ ప్రచార కార్యక్రమాన్ని ఎస్ఐ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది చేపట్టారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలతో ప్రాణ నష్టం జరగకుండా రోడ్డు భద్రత నియమాలపై ఎస్ ఐ అనిల్ కుమార్ గ్రామ ప్రజలకు, యువతకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, యువకులు,పాల్గొన్నారు.

## ఎన్ఎఫ్‌బిఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జాతీయ కుటుంబ ప్రయోజన పథకమైన (ఎన్ ఎఫ్ బి ఎస్) పథకాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ బిఎస్ఎస్ వరప్రసాద్ శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ దారిద్యరేఖకు దిగువన ఉండి కుటుంబ పెద్ద మరణించినచో మరణించిన నాటి నుండి రెండేళ్లలోపు ఆ కుటుంబంలోని సభ్యులు దరఖాస్తు చేసుకున్నట్లయితే కేంద్రం నుండి 20వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేయబడుతుందని తహసిల్దార్ తెలిపారు. మరణ ధ్రువీకరణ పత్రం తోపాటు ఆధార్ కార్డు, లబ్ధిదారుడి ఆధార్ కార్డు తో పాటు రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, రేషన్ కార్డు, లబ్ధిదారుడి బ్యాంకు పాస్ బుక్, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రలతో మీ సేవలో దరఖాస్తు చేసుకొని తహసిల్దార్ కార్యాలయంలో హార్డ్ కాపీని అందజేయాలని తహసిల్దార్ వరప్రసాద్ సూచించారు.

## బీద, మధ్యతరగతి ప్రజలకు సిఎం సహాయ నిధి ఆర్థిక భరోసా

### జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల పట్టణానికి చెందిన 41 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 16 లక్షల 8 వేల రూపాయల విలువ గల చెక్కులను జగిత్యాల పట్టణ మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో శుక్రవారం లబ్ధిదారులకు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. అలాగే జగిత్యాల రూరల్ మండల అంతర్గం గ్రామానికి చెందిన మహంకాళి అశ్విని మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతూ శస్త్ర చికిత్స చేసుకొనే ఆర్థిక స్తోమత లేక ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ని కలవగ వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సీఎం సహాయ నిధి ద్వారా శస్త్ర చికిత్సకు 3 లక్షల ఎల్.ఓ.సి అశ్వినీకి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో జగిత్యాల పట్టణానికి అత్యధిక నిధులు మంజూరు చేయటం జరిగిందని, కేంద్ర ప్రభుత్వ బ్యాంక్ నుండి అత్యధిక నిధులు 62.5 కోట్లు జగిత్యాలకు మంజూరు అయ్యాయని మొత్తం 8 ప్యాకేజీలలో ఒక ప్యాకేజీ టెండర్ సైతం పిలిచారనీ ఎమ్మెల్యే అన్నారు. 230 పడకల ఆసుపత్రి 204 కోట్లతో మంజూరు అయింది అని అతి త్వరలో మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ భూమిపూజ చేస్తారు అని ఎమ్మెల్యే అన్నారు. 50 పథకాలతో క్రిటికల్ కేర్ యూనిట్ పూర్తి అయింది త్వరలో ప్రారంభం అవుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. పట్టణం అన్ని వార్డులలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. సీఎం సహాయ నిధి నిరుపేదలకు ఆర్థిక భరోసాను అందిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ ఆసుపత్రుల సంఖ్యను పెంచి, ప్రైవేట్ ఆసుపత్రిలలో గుండె చికిత్సలు సైతం పేదలకు ఉచితంగా అందిస్తున్నాం అని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రిలలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని జగిత్యాల ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్య వైద్యం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జగిత్యాల ఎమ్మెల్యే బలపరిచే అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లులు గిరి నాగభూషణం, అడువల జ్యోతి లక్ష్మ ణ్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఎల్లారెడ్డి, బాలే శంకర్, తాజా మాజీ కౌన్సిలర్లులు, పట్టణ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.